

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 15 జనవరి 2026 పేజీలు 8


# అబివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పరిపాలన

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి
  కోమటి రెడ్డి వెంకటరెడ్డి





**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండు సంవత్సరాలుగా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి తెలిపారు.బుధవారం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి తో కలిసి శంకుస్థాపన చేశారు.స్థానిక శాసన సభ్యులు జి మధు సూదన్ రెడ్డి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు పాల్గొన్నారు. భూత్పూర్ మున్సిపాలిటిలో 10 కోట్ల 50 లక్షల నిధులతో నాగర్ కర్నూల్ రోడ్డు వద్ద సీతమ్మ కాంప్లెక్స్ నుండి స్ట్రోమ్ వాటర్ డైన్ నిర్మాణం భూత్పూర్ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనుల నిర్మాణం, ఘన వ్యర్థాలు ప్రాసెసింగ్ యూనిట్ అభివృద్ధి పనుల నిర్మాణం, 1వ వార్డు నుండి 10వ వార్డులలో వివిధ ఏరియాలో వి.డి.సి.సి. రోడ్డు మరియు సి.సి. డ్రైన్ నిర్మాణం,50 లక్షల రూ.లతో హోల్ సేల్ కం రిటైల్ పిష్ మార్కెట్ నిర్మాణం పనులకు 3 కోట్ల 50 లక్షల నిధులతో సారిక టౌన్షిప్ వద్ద పార్కు అభివృద్ధి నిర్మాణం, అమిస్తాపూర్ వద్ద 1వ వార్డు నుండి 10వ వార్డులలో వివిధ ఏరియాలో వి.డి.సి.సి. రోడ్డు మరియు సి.సి. డైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. దేవరకద్ర మున్సిపాలిటీలో 10 కోట్ల రూపాయల నిధులతో ఆర్ఓబి క్రింద సి.సి. రోడ్లు మరియు పార్కింగ్ సుందరీకరణ ఫుట్ పాత్, ల్యాండ్ స్కేపింగ్ మరియు మెయిన్ రోడ్ అభివృద్ధి నిర్మాణ పనులకు, 12 కోట్ల నిధులతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు, 5 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో వివిధ ప్రదేశాలలో వరద నీటి డ్రైన్ నిర్మాణ పనులకు,2 కోట్లతో స్విమ్మింగ్ పూల్ పనులకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే . మధుసూదన్ రెడ్డి (+వీ=) శంకుస్థాపన చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ని చక్క బెడుతూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వెనుక బడిన వలసల జిల్లా నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందచేయడమే కాక సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి ద్వారా ఆర్.టి.సి. బస్సుల ద్వారా 10 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టీ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గుడిసెల్లో ఉన్న పేద వారికి 50 లక్షల కుటుంబాలకు 100 యూనిట్ వరకు విద్యుత్ ఉచితంగా కల్పిస్తూ కరెంట్ సంస్థలకు 6 వేల కోట్ల రూ.లు చెల్లిస్తున్నట్లు తెలిపారు.రైతులకు 21 వేల కోట్ల రూ.లు 2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 20 వేల కోట్ల రూ లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.దేవరకద్ర,జడ్చర్ల నియోజకవర్గంలో కూడా పాఠశాలల పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసిన వాటికి వడ్డీ,అసలుకు 13 వేల కోట్ల రూ.లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.గత ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు 90 శాతం పూర్తి చేశామని చెప్పడం అవాస్తవం అన్నారు. 7 వేల కోట్ల రూ.లు ఖర్చు చేసి ఉదండ పూర్ వరకు భూ సేకరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కోయల్ సాగర్ మిగిలిన పనికి,కల్వకుర్తి ఇతర ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని అన్నారు.

మిగతా 2లో

## బీఆర్‌ఎస్, కేసీఆర్‌ను తిట్టేందుకు కవిత చాలు

- పాలకులు లేని పార్టీలకు ఓట్లు వేస్తే ప్రయోజనం ఉండదు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం
- మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన పార్టీ బీఆర్ఎస్ ని తిట్టడానికి ఆయన కూతురు కల్వకుంట్ల కవిత చాలు.. మాకు ఆ అవసరం లేదు అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలోని భూత్పూర్, దేవరకద్ర, కొత్తకోట మున్సిపాలిటీలలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల కు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమానికి రాష్ట్ర పశు సం వరదక, మత్స్యశాఖ మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశాలలో



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ఏడు లక్షల కోట్ల అప్పులు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పులను తీరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. కేసీఆర్ వల్లే పాలమూరుకు అన్యాయం జరిగిందని.. రూ. 80 వేల కోట్ల రూపాయలు ఖర్చు కావాల్సిన పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కేవలం 27 వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పనులు ఎలా పూర్తి అవుతాయి అని మంత్రి కోమటిరెడ్డి

మిగతా 2లో

## బిఆర్‌ఎస్ సర్పంచ్‌ను గెలిపించిన కాంగ్రెస్ నేతలు

- ఆయన బాటలోనే కాంగ్రెస్ కోవర్టులు
- బయటపడిన నిజస్వరూపం
- వింజమూరు కాంగ్రెస్‌లో ఉనికికే ప్రమాదం



**మహబూబ్‌నగర్ సూర్య బ్యూరో :** కోయిల్‌కొండ మండలం వింజమూరు గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ అభ్యర్థికి బదులుగా బిఆర్ఎస్ అభ్యర్థిని కాంగ్రెస్ నాయకులు గెలిపించుకోవడం రాజకీయ వర్గాల్లో దుమారం రేపింది. గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ తరపున ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన కుమ్మరి మణెమ్మ భర్త కుమ్మరి రాములు అనూహ్యంగా గెలుపొందారు. మొత్తం 10 వార్డులకు గాను 6 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు మరో నలుగురు బిజెపి అభ్యర్థులుగా వార్డు సభ్యులుగా గెలుపొందారు. అయితే సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి గెలవాల్సిన చోట పై 2 పార్టీలు కాకుండా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా స్థానికంగా కాంగ్రెస్ నాయకులతో పాటు మండలస్థాయి నాయకులు కూడా కోవర్టులుగా పనిచేసినట్లు బయటపడింది. కుమ్మరి రాములు భార్య మణెమ్మ సర్పంచ్‌గా గెలిస్తే కాంగ్రెస్‌లో చేర్పించుకుంటామని బూటకపు మాటలు చెప్పి తీర బిఆర్ఎస్‌లోనే సర్పంచ్ కొనసాగుతుండడం కొసమెరుపు. మంగళవారం

మిగతా 2లో

# వెన్నచర్లలో అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్లకు భూమి పూజ

## - 8 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలకమైన అడుగుగా అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్‌తో పాటు పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు.వెన్నచర్ల గ్రామంలోని వడ్డే గారిలో సుమారు 150 మీటర్ల అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్డు పనులను సుమారు 8 లక్షల రూపాయల బడ్జెట్‌తో చేపట్టడం జరుగుతుందని ఈసందర్భంగా తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామంలో వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే నిజమైన అభివృద్ధి. వెన్నచర్లలో చేపడుతున్న అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్లు ప్రజలకు శాశ్వత పరిష్కారం అందిస్తాయి. ప్రభుత్వం కేటాయించిన ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించాలి అని అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి. రాధ బాలస్వామి, మాజీ



ఎంపీటీసీ డి. రవికుమార్, గ్రామ ఉపసర్పంచ్ బై రాముడు, నూతన వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# కొత్తకోటకు అభివృద్ధి వరం

## - రూ.15 కోట్ల పనులకు మంత్రుల శంకుస్థాపనలు

**కొత్తకోట సూర్య న్యూస్:** కొత్తకోట పట్టణంలో సుమారు రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణంలోని పలు వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు నిర్వహించారు. అభివృద్ధి పనులతో పట్టణానికి రూపురేఖలు మారనున్నా యని ఈ సందర్భంగా మంత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. చేపట్టనున్న ముఖ్య అభివృద్ధి పనులు: రూ.6 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం రూ.5 కోట్లతో చెనగ చెరువు కట్ట అభివృద్ధి రూ.2 కోట్లతో పార్కుల అభివృద్ధి



రూ.50 లక్షలతో రహదారులపై ప్లాంటేషన్ రూ.1.50 కోట్లతో స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం అదేవిధంగా, కొత్తకోట పట్టణంలో రూ.1.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మంత్రులు ప్రారంభించారు.

# సొంత నిధులతో వీధిలైట్ల ఏర్పాటు : సర్పంచ్ దేవరపాగ సురేష్

**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల అవసరాలే దిశగా పనిచేస్తామని గ్రామ సర్పంచ్ దేవరపాగ సురేష్ అన్నారు.బుధవారం గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ, గెలిచిన నాటి నుంచే ప్రభుత్వ నిధులకే పరిమితం కాకుండా సొంత నిధులతో కూడా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల భద్రత, రాత్రివేళ సౌకర్యాలు, గ్రామంలో



శాంతి భద్రతలు మెరుగుపడాలనే ఉద్దేశంతో వీధిలైట్ల ఏర్పాటు చేపట్టామని చెప్పారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. వీధిలైట్లు వెలిగిన వేళ గ్రామం అంతా కొత్త కాంతులతో మెరిసిపోవడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ పాలకవర్గాన్ని అభినందిస్తున్నారు.

# బీఆర్ఎస్, కేసీఆర్‌ను తిట్టేందుకు కవిత చాలు

(మొదటిపేజీ తరువాయి)

వెంకటరెడ్డి ప్రశ్నించారుఅబద్ధాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే.. ఇంతవరకు జరిగిన ఎన్నికలలో ప్రజలు ఏ విధమైన తీర్పు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు గుర్తించుకోవాలన్నారు. ఈ ప్రాంత బిడ్డ.. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజు సెలవు తీసుకోకుండా రాష్ట్రం కోసం పనిచేస్తున్నారు. కేసీఆర్ ఏదో ఒక్క రోజు మాత్రమే పనులు చేశారు అని చెప్పారు. ఈ కారణాల వల్లనే ప్రజలు అసెంబ్లీ, ఎంపీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారన్నారు. ఆయనను తిట్టడానికి ఆయన కూతురు కవిత చాలు.. మా అవసరం లేదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద ఆరువేల కోట్లు, ఉచిత బస్సు కోసం పదివేల కోట్లు, రైతుల కోసం 20,000 కోట్లు, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు 20 వేల కోట్ల తో ఇంగ్ ఇండియా పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం చేపట్టింది అన్నారు.మరో 20 రోజులలో మున్సిపల్ ఎన్నికలు వస్తున్నాయి ఆ ఎన్నికలలో సీఎం, ఎమ్మెల్యేలు, ఎంపీలు లేని పార్టీలకు ఓట్లు వేయడం వల్ల ఒరిగేది ఏమీ ఉండదు. పనిచేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మునిసిపల్ ఎన్నికలలో గెలిపించడం ద్వారా మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని కోటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలిచాము అని కేటీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నాడు. పార్టీ గుర్తుతో జరిగే మున్సిపల్ ఎన్నికలలో నిరంతరం అభివృద్ధి కోసం పరితపిస్తున్న మీ ఎమ్మెల్యే జీఎంఆర్ సారథ్యంలో మున్సిపల్ ఎన్నికలలో సత్తా చాటాలి అని కోటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలకు, పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

**ఇది అభివృద్ధి పండగ : మంత్రి వాకిటి శ్రీహరి**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పండుగలు జరుగుతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీహరి అన్నారు. అత్యధిక వరి దిగుబడిని సాధిస్తూ దేశానికి సన్న బియ్యం అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. మహిళలు, రైతులు సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గంలో 800 కోట్ల రూపాయల ఖర్చుతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది అన్నారు. మక్తల్ నియోజకవర్గంతో పాటు దేవరకద్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి శ్రీహరి చెప్పారు.

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీహరి ఎమ్మెల్యే జీఎంఆర్ తో కలిసి భూత్పూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.భూత్పూర్ మున్సిపాలిటీలో 18 కోట్లు, దేవరకద్రలో 25 కోట్లు, కొత్తకోటలో 15 కోట్ల రూపాయల అంచనాలతో పట్టణాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

**మంత్రులకు ఘనస్వాగతం..** పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు హాజరైన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, శ్రీహరి కి భూత్పూర్, దేవరకద్ర, కొత్తకోట మున్సిపాలిటీలలో ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే జీఎంఆర్ సారథ్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా మంత్రులకు స్వాగతాలు పలికి. గజమాలలతో సన్మానించారు.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పరిపాలన

(మొదటిపేజీ తరువాయి)

ఎస్.ఎల్.బి.సి సొరంగం పను లు అమెరికా నుండి బేరింగ్ లు తెప్పించినట్లు,వేరే విధంగా మళ్లీ పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. దేవరకద్ర లో డిగ్రీ కళాశాల,అమృత్ కింద 5 కోట్ల పనులు,100 పడకల ఆసుపత్రి నిర్మాణం స్థానిక శాసన సభ్యులు జి.ఎం.ఆర్ పట్టు బట్టిఅభివృద్ధి చేస్తున్నారని తెలిపారు ,కురుమూర్తి స్వామి దేవస్థానం కు ముఖ్యమంత్రి తో కలిపి 110 కోట్ల రూ లతో ఘాట్ రోడ్డు, రోప్ వే పనులను ప్రారంభించినట్లు,వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రైతులు పాడిపంటలతో, మహిళలు కోటీశ్వరులు కావాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడల, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాలు, మండలం లో అభివృద్ధి పనులు చేపట్టడం పండుగ అన్నారు శాసన సభ,పంచాయతీ ఎన్నికల లో ఆశీర్వదించి గెలిపించిన విధంగా వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కూడా అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు.

# బిఆర్ఎస్ సర్పంచ్‌ను గెలిపించిన కాంగ్రెస్ నేతలు

(మొదటిపేజీ తరువాయి)

నారాయణపేట నియోజకవర్గం కోయిల్‌కొండ మండలం శేరి వెంకటాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి నివాస గృహంలో జరిగిన కార్యకర్తల విస్తృత సమావేశానికి వెళ్లి కాంగ్రెస్ నాయకులను ఆశ్చర్యపరిచారు. మాజీ ఎమ్మెల్యేతో సత్సంబంధాలు కలిగిన రాములు కాంగ్రెస్ పార్టీలో చేరడం కల్లా అనేది తేటతెల్లం అయింది. ఇదే సందర్భంలో రాములు ఊడిగం చేసి మద్దతు పలికిన కాంగ్రెస్ నాయకులు కూడా సర్పంచ్ భర్త బాటలోనే బిఆర్ఎస్‌కు ఒత్తాసు పలకడం విశేషం. త్వరలోనే వీరు కూడా బిఆర్ఎస్‌లోకే చేరుతారని ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందుకు గ్రామంలో ఒక తీరు బయట ఒక తీరు అనే చందంగా మారింది. దీంతో సీనియార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విస్మయానికి గురి అవుతున్నారు. మొత్తంపైన సర్పంచ్ భర్త తీరుతో వింజమూరు గ్రామంలో కాంగ్రెస్ నేతల ప్రవర్తనతో పార్టీకి ఆగ్రామంలో ఉనికే లేకుండా పోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇలా ఉండగా గ్రామపంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పనిచేసిన కాంగ్రెస్ కోవర్టులు రాబోయే ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీని మట్టికర్పించే పరిస్థితి ఉందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న కాంగ్రెస్ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థికి అమ్ముడుపోయి పనిచేయడంతో నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తుంది. సర్పంచ్‌గా ఎన్నికై నెల రోజులు కావస్తున్న కాంగ్రెస్‌లో వింజమూరు సర్పంచ్ చేరకపోవడం ముఖ్యంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలవకపోవడం కూడా గమనార్హం.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



**రేవల్లి(ఏదుల) సూర్యన్యూస్:** చెన్నారం గ్రామంలో డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డి వై ఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి గోపాల్పేట్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించడం జరిగింది. డివైఎఫ్ఐ యోజన సంఘం 1980లో పంజాబ్ రాష్ట్రంలోని లుథియానాలో ఏర్పడింది. సంఘం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు యువత అభ్యున్నతి కోసం ఉద్యోగ కల్పన కోసం కృషి చేసింది. అలాగే చెన్నారం గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సంక్రాంతి పండగకు పలురకాల ఆటలతో క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రీడోత్సవాలు నిర్వహించడం వలన యువతలో కుల మతాలకు అతీతంగా పాల్గొని సోదర భావంతో మెలుగుతారనేది ముఖ్యఉద్దేశం. ఈ క్రీడల ప్రారంభోత్సవంలో డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా నాయకులు కోడిగంటి రాజశేఖర్, పూదూరి శ్రీకాంత్, గ్రామ నాయకులు నరేందర్, పి మహేష్, ఏ మహేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బందెల శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ కోడిగంటి రామచందర్, ప్రజా ప్రతినిధులు బంకల గిరిబాబు, పి బాలరాజు, బిఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ బి నరసింహ, గ్రామ యువకులు, ఉమ్మడి గోపాల్పేట్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ఘనంగా గోదాదేవి కళ్యాణోత్సవం



**చిన్నచింతకుంట. సూర్యన్యూస్:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో దిన దినము ప్రసిద్ధి చెందుతున్న శ్రీకురుమూర్తి స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో పూలపందిరిలో ఉమ్మడి జిల్లాల భక్తులు తమ ఇంటి దేవునిగా కొలుచుకుని గోదాదేవి కళ్యాణోత్సవం దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఆలయ ఈవో మహేశ్వర్ రెడ్డి సమక్షంలో వైభవంగా జరిగింది కళ్యాణోత్సవ మును తిలకిం చేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాలక మండలి సభ్యులు కమలాకర్ భాస్కరాచార్యులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## మహిళలకు ముగ్గుల పోటీలు



**గండీడ్ మేజర్న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద వార్వాల్ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు గ్రామ సర్పంచ్ వీరన్న బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సానేము చంద్రకళ, రెండో బహుమతి మహాలక్ష్మి, ఐశ్వర్య, మూడో బహుమతి సాయిరాంకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీరన్న మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, పల్లె సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామీణ కుటుంబాలలో వెలుగును నింపే సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దిగంబర రావు, ఉప సర్పంచ్ శివాని రాములు, గ్రామపంచాయతీ సభ్యులు సరోజ వెంకటయ్య, షర్ఫుద్దీన్, గొల్ల ఆశన్న,కృష్ణయ్య, బుక్ కీపర్ సుజాత, ఏఎన్ఎం అరుణ, ఆశ వర్కర్లు తిరుపతమ్మ, మంగమ్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్



**కోయిలకొండ సూర్యాన్యూస్:** సంక్రాంతి పర్వదిన సందర్భంగా మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలోని విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ సంపత్ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పరిసరాలను శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ కొనియాడారు. గ్రామపంచాయతీలో ఏ సమస్య వచ్చిన పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు, అధికారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

## గోపాలపేటలో ముగ్గుల పోటీలు



**గోపాలపేట సూర్య:** సంక్రాంతిపండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఆవరణలో బుధవారం నాడు ముగ్గుల పోటీలు నిర్వహించారు మొదటి బహుమతి శిరీష భవ్య శ్రీ లకు 10000 సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ అందజేశారు రెండవ బహుమతి స్వరూప పూజ లకు 5000 రూపాయలు నల్లవోతుల వెంకటేష్ అందజేశారు మూడవ బహుమతి 3000 రూపాయలు మంగ దొడ్డి కరుణాకర్ నాలుగో బహుమతి భవాని శ్రావ్య లకు ?2,000 గాజుల సుధాకర్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ మధుసూదన్ గౌడ్ ఉప సర్పంచ్ కేశవులు గ్రామస్తులు ఎద్దుల గోపాల్ జి రాజేష్ గౌడ్ హెూటల్ కోదండం మన్యం నాయక్ వాడు సభ్యులు ఓంకార్ మూర్తి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

- కార్పొరేట్ సంస్థల కట్టబెట్టడానికి సామాన్యులకు విద్యను దూరం చేస్తే ఊరుకునేది లేదు
- విద్య అన్ని సామాజిక వర్గానికి సమానంగా అందాలి
- ఈనెల 27న తలపెట్టిన సభను విజయవంతం చేయాలి
- బహుజన ప్రజా శక్తి జిల్లా ఇన్చార్జి ఇటిక్యాల రాణి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని,కార్పొరేట్ విద్యాసంస్థలకు కట్టబెట్టడానికి సామాన్యులకు విద్యకు దూరం చేస్తే ఊరుకునేది లేదని బహుజన ప్రజా శక్తి నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి ఇటిక్యాల రాని అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్విండో కార్యాలయంలోఈనెల 27న హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే సభకు సంబంధించిన గోడపత్రికను బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ఆదేశాల మేరకు విడుదల చేశారు.ఈ సందర్భంగా బహుజన స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న రాజ్యాంగ పలాలు సామాన్యులకు అందడం లేదని అందులో ప్రధానమైనది విద్య హక్కు చట్టం అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. ప్రతి భారతీయుడుకి 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లేపు వరకు గల వారికి ఉచిత విద్యను అందించాలని,ప్రైవేటు పాఠశాల, కళాశాలలో 25% పేదలకు ఉచితంగా విద్యను అందించాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రైవేటు కళాశాల పాఠశాలల్లో అడ్మిషన్,ఫీజుల పేరుతో అధికంగా వసూలు చేసి సామాన్యుడికి విద్యకు దూరం చేస్తున్నారని అది చట్టరి నేరమని కచ్చితంగా విద్య హక్కు అమలు చేసి ప్రతి పేదవారికి ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ నిరుపేదలైన అగ్రకులాలు కూడా ఉచితంగా విద్య అందాలని ఆమె డిమాండ్ చేశారు.విద్య ఉన్నచోటే చైతన్యం ఉంటుందని చైతన్యం ఉన్నచోటే బహుజన ప్రజా శక్తి పుడుతుందని ఆమె అన్నారు.మన బిడ్డల కోసం విద్యాహక్కు చట్టం అమలు పరుచుకోవడం కొరకు ప్రతి ఒక్కరు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి ఈ నెల 27న తలపెట్టిన విద్యా హక్కు చట్టం అమలు కొరకై హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్నల్ల లక్ష్మణ్ హాజరవుతు న్నారని ఆమె తెలిపారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ విద్యకు నోచుకోని ఎంతోమంది ఉన్నారని,విద్యా హక్కును సాధించుకోవడం మన హక్కు అది సామాజిక బాధ్యత అనుకొని జిల్లాలో ఉన్న ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలైన అగ్రవర్ణాలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంతటి గోపి మాదిగ, కొల్లాపూర్ ఇన్చార్జి పానుగంటి పర్వతాలు,కో ఇన్చార్జ్ సింగర్ జ్యోతి నాగర్ కర్నూల్ ఇన్చార్జి పాదాల రాములు, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు తన్నీరు మల్లేష్ యాదగిరి,ఉషన్న గౌడ్, పదాల రామదాసు,కాసిం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడు చెన్నయ్యకు చార్జింగ్ ట్రైసైకిల్ అందజేత



**గండీడ్ మేజర్ న్యూస్ :** గండీడ్ మండలం బైస్ పల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు గోరెంక చెన్నయ్యకు మహబూబ్నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ బుధవారం చార్జింగ్తో నడిచే ట్రైసైకిల్ను అందించారు. లింగాయపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి ఆయనకు మానవతా దృక్పథంతో అందజేసినట్లు వివరించారు. వైకల్యం కారణంగా దైనందిన జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెన్నయ్యకు ఈ ట్రైసైకిల్ జీవనాధారంగా మారనుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలో అవసరమున్న వారికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు వెంకటేష్ ను అభినందించారు. ముఖ్యంగా చార్జింగ్ విధానంలో పనిచేసే ఈ ట్రైసైకిల్ ద్వారా చెన్నయ్య స్వతంత్రంగా తన పనులు నిర్వహించుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ, తనకు ఈ సహాయం అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన జీవితంలో ఇది ఒక మరిచిపోలేని సహాయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది ముందుకు వచ్చి చేయాలని, పేదలు--వికలాంగుల సంక్షేమానికి సమాజం భరోసాగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దోమ వెంకటయ్య, రాములు, అంజి, ప్రవీణ్ కుమార్,బాబు,గోపాల్, వెంకటయ్య, దోమ వెంకటయ్య భీమయ్య, నారాయణ,మొగులయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా డిడిసిఎఫ్, డిసిసిబి ముగ్గుల పోటీలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని పోమాల గ్రామంలో జిల్లా పాడి పారిశ్రామిక అభివృద్ధి సహకార సమైఖ్య,జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సహకారంతో గ్రామ సర్పంచ్ కవిత నరేష్ ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.గ్రామానికి చెందిన మహిళలు, యువతులు గ్రామపంచాయతీ ప్రాంగణంలో అందరూ పోటాపోటీగా రంగవల్లులను తీర్చిదిద్దారు. సంప్రదాయాలను తెలియజేస్తూ వారు తీర్చిదిద్దిన ముగ్గులతో సంక్రాంతి శోభవెల్లివిరిసింది.దీంతో గ్రామమంతా కోలాహలంగా మారింది. తమలోని సృజనాత్మకతను వెలికితీస్తూ యువతులు, మహిళలు వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలో ప్రథమ బహుమతి మందుల నాగమణి, ద్వితీయ బహుమతి కీర్తన, తృతీయ బహుమతి సౌమ్యశ్రీ గెలుపొందారు. పాల్గొన్న వారందరినీ ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సహకార బ్యాంక్ డీజీఎం దమయంతి,మేనేజర్ ప్రభాకర్,జిల్లా డిడిసిఎఫ్ మేనేజర్ హరిబాబు,ఏఎంసి చైర్మన్ హరలింగం,జిల్లా డిడిసిఎఫ్ సూపర్వైజర్ ప్రశాంత్ లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి పోటీలు మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా, మన సంస్కృతి, సాంప్రదాయాలను తర్వాతి తరాలకు అందిస్తాయని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ చంద్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు రాములు, యాదయ్య, సుమలత, నర్సమ్మ, శ్రీశైలం, ప్రభాకర్, దాసు, రవి, అజయ్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

- రెండవ విజేతగా అమ్మాయిపల్లి గ్రామ జట్టు
- అమ్మాయిపల్లి గ్రామ జట్టు కెప్టెన్ రాజేష్



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రెండు రోజుల పాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో మండలానికి చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన జట్టు కెప్టెన్ రాజేష్, శ్యాము, హేమంత్, వంశి, జ్ఞానేశ్వర్, మనీ, విక్రమ్, అన్వేష్, రాకేష్ తదితరులు ఈ జట్టు కూడా పాల్గొనడం జరిగింది. మండల కేంద్రంలో జరిగిన పోటీల్లో ఫైనల్మ్యాచ్లో రెండోవ విజేతగా అమ్మాయిపల్లి గ్రామ జట్టు సాధించింది. విజేత జట్టుకు సంక్రాంతి రోజు (జనవరి 15న) అంబేద్కర్ చౌరస్తా, రెండో బహుమతిగా రూ.5,000 నగదు మరియు షీల్డ్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, గోవిందు శ్రీధర్ రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకు లు పరిమళ ప్రకాష్, కేతపాగ మధు, బొరెల్లి రవికుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, గజ్జె ఈదన్న యాదవ్, కురువ చిన్న మల్లయ్య, రామన్ గౌడు, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, చిన్నమరూర్ సర్పంచ్ శంకర్, మాజీ ఉప్ప సర్పంచ్ ఆనంద్, సంపంగి మద్దిలేట్టి, వడెమాన్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ చక్రదర్ గౌడ్, అమ్మాయి పల్లి గ్రామ యువత మరియు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. యువత పాల్గొని ఈ టోర్నమెంట్ క్రీడాభిమానులతో ఉత్సాహభరితంగా సాగింది.

## సంతూర్ కంపెనీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### - గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేత



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** చిన్నచింతకుంట మండలకేంద్రంలో సంతూర్ సోపు కంపెనీఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలుఘనంగా నిర్వహించారు ఈ పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు ఇందులో మొదటి బహుమతి పల్లవి రెండవ బహుమతి మమత మూడవ బహుమతి పద్మ మరో 10 మందికి కన్సలేషన్ బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానస దశరథ్ ఉపసర్పంచ్ భూలక్ష్మి చంద్రశేఖర్ వెంకటేశ్వర ఏజెన్సీ రాజేందర్ జె ఎస్ఓ శ్రీనివాసులు. మిత్రులు కాంతయ్య శంకర్ విజయ్ శివకుమార్ రాఘవెందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గుంతలు పూడ్చి కంకర వేసిన సర్పంచ్



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో ప్రధాన రహదారి గుంతల మయంగా ఉండడంతో సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ ఆర్ అండ్ బి ఏఈ పర్వతాలుతో మాట్లాడి ప్రధాన రహదారి గుండా కంకర వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ మాట్లాడుతూ సింగోటం జాతర ప్రారంభమవుతున్న వేళ భక్తులు నర్సాయిపల్లి గ్రామం మీదుగా తరలి వస్తుంటారు. దీంతో భక్తులకు మరియు ప్రయాణికులకు ప్రధాన రహదారి ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని కంకర వేయించినట్లు తెలిపారు. దీంతో సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ ఆర్ అండ్ బి ఏఈ పర్వతాలుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్రాంతి భోగి మంటలు వేసిన సర్పంచ్



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం కత్తెపల్లి గ్రామంలో బుధవారం ఉదయం గ్రామ సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ ఆవరణలో భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని తెలిపారు ప్రజల జీవితాల్లో చీకటి పార ద్రోలి, వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామన్ పాడ్ గ్రామములో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ అఫ్రీన్ బేగం అంజాద్ అలీ



**మదనాపురం సూర్య:** మదనా పురం మండలం సంక్రాంతి పండుగ సందర్భంగా రామన్ పాడు గ్రామ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజులపాటు ఆడుతున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్అఫ్రీన్ బేగం అంజాద్ అలీ ప్రారంభించి టాస్ ఎగరవేసి సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యువకులను ఉద్దేశించి ఆటలు మానసిక ప్రశాంతతనం ఏకాగ్రతను ఇస్తూ శారీరక దృఢత్వని ఇస్తాయని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొనడం జరిగింది..

# ఘనంగా ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు







**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ పక్కల బుధవారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి 3వేలు, రెండో బహుమతి 2వేలతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు పట్టుచీరలు అందజేశారు, అనంతరం ఉప్పల వెంకటేష్ ను గజమాలతో సత్కరించి కేక్ కటింగ్ చేశారు, అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం ఉందని, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉప్పల వెంకటేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం, నాయకులు సూర్య ప్రకాష్ రావు, గణేష్, మేకల శ్రీనివాసులు, ఉప్పల అఖిల్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ఆర్యవైశ్యులు, మహిళలు తదితరులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తా

### - కుటుంబ సమేతంగా కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తా అని వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి వనపర్తి శాసనసభ్యులు. తూడిమేఘారెడ్డి కుటుంబ సమేతంగా కల్యాణ మహోత్స వంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఎంతో ప్రాశస్త్యం గల ఈ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 1కోటి రూపాయల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయని, మరో నాలుగు ఐదు కోట్లు అయినా ఖర్చు చేసి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అయ్యలూరి రఘునాథ చార్యులు, అనే కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామసర్పంచ్ తెలుగు శివకుమార్ ఉపసర్పంచ్ నీరటి బాబులకు ఘనసన్మానం

### - పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు



**చిన్నచింతకుంట. సూర్యన్యూస్:** పర్దిపూర్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ ఉప సర్పంచ్ నీరటి బాబు లను పిఎసిఎస్ ముచ్చింతల సొసైటీ చిన్న చింతకుంట మండల పరిధిలోని లాలుకోట గ్రామంలోని కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. పామాయిల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు, పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ మాట్లాడుతూ పామాయిల్ సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు కొంత కష్టపడితే, అనంతరం దాదాపు ముప్పై సంవత్సరాల వరకు స్థిరమైన లాభాలు పొందవచ్చని రైతులకు సర్పంచ్ తెలుగు శివ కుమార్ వివరించారు ఈ అవగాహన కార్యక్రమానికి ఫరీద్‌పూర్ మన గ్రామానికి చెందిన పలువురు రైతులు హాజరై, పామాయిల్ సాగుకు సంబంధించిన సభ్యత్వ నమోదు చేసుకున్నారు. రైతులకు ఆదాయ వనరులపై మంచి దిశానిర్దేశం చేయడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు

# వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా గోదాదేవి కల్యాణం

### - వట్టెం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు





**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వట్టెం దేవాలయంలో ధనుర్మాసం ప్రత్యేక పూజల కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు గోదాదేవి కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణులచే వైభవంగా నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు , నవీన్ స్వామి , నరసింహ చార్యులు, తివారి,ల ఆధ్వర్యంలో వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేదమంత్రో చరణాల మధ్య శాస్త్రోక్తంగా గోదాదేవి కల్యాణంలో విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యా వచనం, మధుపర్కం,మంగళాష్టకాలు, కన్యాదానం,జిలకర బెల్లం,మహా సంకల్ప పఠనం,మాంగల్య ధారణ,తలంబ్రాలు వేద ఆశీర్వచనం వేదమంత్రచరణల మధ్య చేశారు. గోదా రంగనాయక స్వామి వార్లకు సమర్పించిన తలంబ్రాలు భక్తులకు పంపిణీ చేశారు. కళ్యాణం లోపాల్గొన్న భక్తులందరికీ చిన్నారి సాన్విసింగ్ నృత్యం ఎంతగానో అలరించింది . తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు దంపతులు, భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి దిలీపాచారి రాష్ట్ర సభ్యుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్, . ఆలయ వ్యవస్థాపక సభ్యుడు ప్రతాప్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారి దేవేందర్ రెడ్డి, వికాసతరంగిణి ఉమ్మడి జిల్లా సమన్వయకర్త బండారు రాజశేఖర్ , బిజెపి జిల్లా మహిళా నేత మ్యాకం చంద్ర కల,సర్పంచ్ జ్యోతి, జక్ పాల్ రెడ్డి, చంద్రా రెడ్డి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వందలాది మంది భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.దేవస్థాన నిత్యాన్నప్రసాద ట్రస్టు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది.

## సంక్రాంతికి పేదలకు రూ.14.13లక్షలు అందజేత



**నవాబుపేట్ సూర్యా న్యూస్:** మండల కేంద్రంలోని జెకె టెస్ట్ చైర్మన్,మాజీ ఏఎంసి చైర్మన్ నరసింహ చారి ఆధ్వర్యంలో నవాబుపేట గ్రామంలోనీ పేద ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా,పండుగ ఖర్చుల నిమిత్తం బుధవారం 2,863 మందికి, ఒక్కొక్కరికి రూ. 500చొప్పున మొత్తం రూ. 14,31,500లను ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందని నరసింహ చారి తెలపడం జరిగింది.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### - గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్





**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండలపరిధిలోని పర్దిపూర్ గ్రామాన్ని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆశీస్సులు సహాయ సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామని గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ అన్నారు గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డుసభ్యుల సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో అయావార్డులలో నెలకొన్న సమస్యలపై చర్చించడం జరిగింది అతి త్వరలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు 8వ వార్డులో నీటి సమస్య ఉన్నందువలన హ్యాండ్ బోర్ ఫిట్టింగ్ చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు అనంతరం ప్రభుత్వం ఉ అందజేసిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత కరెంట్ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలను సర్పంచ్ తెలుగు శివకుమార్ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తెలుగు వెంకటేష్ రామేశ్వర్ రెడ్డి ఆనంద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ విజేతకు బహుమతుల అందజేత



**కోస్గి సూర్య న్యూస్:** హనుమాన్‌పల్లి గ్రామంలోగత4రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు గ్రామ సర్పంచ్ శ్రీలత రాము బహుమతులను అందించారు.బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతకు షీల్డ్ తో పాటు 5 వేలు మని ప్రైజ్ అంధించారు.గ్రామంలో మొత్తం 6 టీమ్ లు పోటీ పడగా ఫైనల్ మ్యాచ్ లో శ్రీశైలం టీం కప్పు గెలవడంతో కప్పు ను అందజేశారు. ఆమెమాట్లాడుతూ క్రీడాకారులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు స్నేహ సంబంధాలను పెంపోందిస్తుందని అన్నారు. గ్రామ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, వార్డు సభ్యులు, క్రీడాకారులు,ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ సురేష్



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో సర్పంచ్ దేవరపాగ సురేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు శారీరక దారుఢ్యానికి ఎంతో కీలకమన్నారు. క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలను విస్తరింపజేయాలి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలను మరింత విస్తరించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు తెలిపారు. మంగళవారం రాత్రి పట్టణంలోని వాసవి క్లబ్ భవనంలో డిస్టిక్ వి108ఎ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. గవర్నర్ పరిధిలోని తొమ్మిది జిల్లాలలో సేవలు పెద్ద ఎత్తున చేపట్టి ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని రమేష్ బాబు కోరారు. 108 ఎ పరిధిలో మొట్టమొదటిసారి క్యాలెండర్ రూపొందించడం గొప్ప విషయం అన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలకు వన్నె తెస్తామన్నారు. సేవలు చేసే ప్రతిక్లబ్‌కు ప్రశంసా పత్రాలు, మొమెంటోలు బహుకరిస్తామని సేవలను ప్రణాళిక బద్ధంగా చేపడుతామని చెప్పారు. ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కల్వ హరికృష్ణ, క్యాబినెట్ సెక్రెటరీ చంద్రశేఖర్ వలకొండ, క్యాబినెట్ ట్రెజర్ చిదిరె శ్రీనివాస్, ఆర్ సి మలిపెద్ది శ్రీనివాస్, డిస్టిక్ ఇంచార్జ్ కెసిజిఎఫ్ కల్మిచర్ల గోపాల్, జాయింట్ సెక్రెటరీలు గుగ్గిళ్ళ శంకర్, జూలూరు సత్యం, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రచార కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, జోన్ చైర్మన్లు బాదం రాఘవేందర్, పురం రాజేందర్, కల్వకుర్తి ప్రెసిడెంట్ సాయి లక్ష్మి, కార్యదర్శులు గోవిందు సంతోష్, గోవిందు మౌనిక, మాజీ అధ్యక్షులు దాచేపల్లి మనోహర్, కూన సంతోష్, కల్వా ఆంజనేయులు,గుబ్బ కిషన్, నరసింహులు గుప్త, గుబ్బ ప్రభాకర్, శ్రీకాంత్, ప్రశాంత్, సుశాంత్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవం



**కృష్ణ సూర్య న్యూస్** నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలో వెలిసినశ్రీశ్రీసద్గురు క్షీరలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శ్రీడాక్టర్ వృషభలింగేశ్వర శివయోగి బంధనాళ మహాస్వామి ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల సమయంలో పచ్చని తోరణాలు పుష్పాలతో అలంకరించిన రథోత్సవానికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిక్కమగళూర్ వారి మహిళా వీరగాసే,వీరోచిత నృత్యాలు , మేళ తాళాలు, వేలాది భక్తుల మధ్యన స్వామివారి మహారథోత్సవం భక్తులు లాగారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ మహోత్సవాలకు సరిహద్దు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అంతకుముందు పవిత్రమైన కృష్ణ నదిలో స్నానం ఆచారించి స్వామికి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. అనంతరం విచ్చేసిన పలువురు ముఖ్య అతిథులకు శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పంచమ సిద్ధిలింగ మహాస్వామి నేరెడగం, గురుమూర్తి శివ చార్య మహాస్వామి కడేచూర్, క్షీరలింగమహాస్వామి చేగుంట, పలువురు పీఠాధిపతులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మంత్రి డా. వాకిటి శ్రీహరికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

### - కాంగ్రెస్ పార్టీ మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్



**మక్తల్ సూర్య న్యూస్** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీలైన మక్తల్, ఆత్మకూర్,అమరచింతలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ డైరీ క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ అన్నారు. మక్తల్ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో నిర్వహించిన మక్తల్ మున్సిపాలిటీ సన్నాక సమావేశంలో... మొత్తం 16 వార్డులకు సంబంధించి ఓటర్ లిస్టును ఆయా వార్డు నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వశీ ఆధ్వర్యంలో స్థానికుడైన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజకవర్గ పరిధిలో కేవలం రెండేళ్లలోనే 1000 కోట్ల పైగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న సంగతిని ప్రతి ఒక్క ఓటరుకు చేరే విధంగా ప్రచారం చేయాలని స్థానిక నాయకులు, కార్యకర్తలకు సూచించారు.అదేవిధంగా గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా టిఆర్ఎస్ పార్టీ ఇవ్వలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గం లోనే దాదాపు 4వేల వరకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిన సంగతిని అందరికీ గుర్తుచేయాలని అన్నారు. దీంతోపాటు ఏకకాలంలో రైతు రుణమాఫీ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఇతర అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వివరించి రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ఇప్పటినుంచి ఓటర్లను సంసిద్ధత చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున, మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ పాలకవర్గం ఉంటేనే అభివృద్ధి జోడెడ్ల మాదిరిగా సాఫీగా సాగుతుందని విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా వివరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడవద్దని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ టౌన్ సీనియర్ నాయకులు

## చెన్నకేశవ స్వామి, గోదాదేవి, కళ్యాణం

### - కర్ణం బ్రహ్మేష్, కుటుంబం రైతు కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు,



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన చెన్నకేశవ స్వామి, గోదాదేవి కళ్యాణ మహోత్సవం భక్తుల హృదయాలను, పరవశింప చేసింది. పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ఆలయ ప్రధాన అర్చకుల, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణంలో కొల్లాపూర్ నియోజక వర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ప్రజలు, సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని భక్తిపూర్వకంగా, వేడుకోవడం జరిగింది. పాదప్రక్షాళనం, కన్యాదానం, జిలకర, బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి శాస్త్రోక్త, కైంకర్యాలు, వేదమంత్రోచ్చారణల, మధ్య చెన్నకేశవ స్వామి గోదాదేవి కళ్యాణం రంగ రంగా వైభవంగా కొనసాగింది. గ్రామ ప్రముఖుల సమక్షంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి, భక్తులు తదితరులు హాజరై స్వామి కృపకు, పాత్రులయ్యారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, కర్ణం బ్రహ్మేష్, కర్ణం ప్రమీనయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, గోపి నాయుడు, వెంకటస్వామి, గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శంకర్ రెడ్డి, బోయ మద్దిలేటి, గొల్ల మద్దిలేటి, మేడిపల్లి రవిరెడ్డి, దాసరి సుదర్శన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయానికి 2.51 లక్షల విరాళం



సూర్య న్యూస్ కొత్తకోట: కొత్తకోట పట్టణంలో నిర్మాణంలో ఉన్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన ఆకుల వెంకటయ్య ?2,51,116/- (రెండు లక్షల యాభై ఒక్క వేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని కీ.శే. ఆకుల నాగమ్మ – – ఆకుల లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు ఆకుల లక్ష్మీ––ఆకుల వెంకటయ్య దంపతులు, కుమారుడు ఆకుల ప్రణయ్ కుమార్, కూతురు నివేదిత, అల్లుడు ఉపేంద్ర కుమార్ కలిసి ప్రకటించి అయ్యప్ప సేవాసమితికి అందజేశారు. ఆలయ అర్చకులు జంగం నటరాజ్ స్వామి, అనీల్ స్వామి, సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు, అలాగే పోగాకు అనీల్ కుమార్, విశ్వనాథం గంగాధర్, బలిజ లింగేశ్వర్, మాణికంఠ రాజు, సత్యం సాగర్, శ్యామ్ సుందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, భీమ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. విరాళం అందించిన కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు శాలువాలతో సన్మానించి ఆశీర్వదించగా,సేవాసమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు.

## ఎండిన వృక్షాలతో వాహనదారులు జరభద్రం



తెలకపల్లి సూర్య న్యూస్ : అచ్చంపేట నాగర్ కర్నూల్ ప్రధాన రోడ్డు వెంట పలుచోట్ల ఎండిపోయిన వృక్షాలు ప్రమాదకరంగా మారాయి, సమస్యను ఆర్ అండ్‌బిశాఖ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారు, పలుచోట్ల ఎండిపోయిన వృక్షాలు వాహనదారులకు ప్రమాదక రంగా మారాయి, ఇప్పటికైనా వాహనదారులు, తదితరులు రోడ్డు వెంట ప్రయాణం చేస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, అదేవిధంగా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంట గల ఎండిపోయిన వృక్షాలను తొలగించి ప్రమాదకర పరిస్థితిని నివారించాలని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారి వెంట తెలకపల్లి, చిన్న ముద్దునూరు, రాకొండ, జమిస్తాపూర్, దాసుపల్లి గేటు, రామ్ రెడ్డి పల్లి, అనంతసాగర్ గేటు, మంతటి కూడలి, తదితరచోట్ల ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఎండిపోయిన వృక్షాలు ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి చెక్కు అందజేత



లింగాల, సూర్యన్యూస్: ఆపదలో ఉన్నపేద అనారోగ్య బాధితులకు అపన్నహస్తం సిఎం సహాయనిధి అని అప్పాయిపల్లి మాజీసర్పంచ్ రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం అప్పాయిపల్లి గ్రామంలో ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అప్పాయిపల్లి గ్రామానికి చెందిన దుగ్గి అశోక్ సతీమణి దుగ్గి నాగమణి గుండె శస్త్ర చికిత్స కోసం 6 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసి చెక్కును అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఇచ్చినట్లు తెలిపారు. రోగపీడితులకు మానసికస్థైర్యంగా అచ్చంపేట శాసనస భ్యులు డాక్టర్ వంశీకృష్ణ నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురేందర్ రావు, మాజీ ఎంపీటీసీ శేషు,వార్డ్ సభ్యులు పద్మ నరేష్,సునీత శ్రీను, లక్ష్మి పార్వతి,రాంచందర్, శ్రీనివాస్ రావు,గోవర్ధన్ అవుల మల్లయ్య, మోహనరావు ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు సైదులు,సీతారామ్ కిరణ్, వెంకటయ్య. మహేష్ పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు



గోపాల్పేట సూర్య : గోపాలపేట మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ ను గోపాల్పేట మండల టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు శాలువ కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి శివ తదితరులున్నారు

# ఈ భోగి పండుగ మీకు భోగభాగ్యాలు అందించాలి

### - తాండూరు జూనియర్ సివిల్ జడ్జి లింగాల వాస్తవ్యురాలు శివలీల



లింగాల, సూర్య న్యూస్ : తెలుగు వారు జరుపుకునే అతి పెద్ద పండుగ అయినా సంక్రాంతి సంబరాలు మండలంలోని వివిధ గ్రామాలలో అంబరాన్ని అంటుతున్నాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ తమ గ్రామాలలో బండలాగుడు పోటీలు, ఆటలు, ముగ్గులు పోటీలను ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టడంతో పల్లెల్లో వ్యవసాయ రంగానికి సంబంధం ఉన్న సంక్రాంతి పండుగను మూడు రోజుల ఈ పండగ అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశం ముందు రోజు జరుపుకునే పండుగ భోగిని బుధవారం లింగాల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. లింగాలలోని తొమ్మిదో వార్డులో వార్డు సభ్యురాలు కావేటి కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి సంబరాలలో తాండూరు జూనియర్ సివిల్ జడ్జి లింగాల వాస్తవ్యురాలు ఎస్ శివలీల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భోగిమంటల కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి శివలీల మాట్లాడుతూ ఈ భోగి పండుగ ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. భోగి మంటలు చాలామంది భావించే విధంగా వెచ్చదనం కోసమే కాదు పిడకలు, ఔషధ మొక్కల బెరళ్ళు, నెయ్యి కలిపి కాల్చడం వల్ల విడుదలయ్యే గాలి అతి శక్తివంతమైన భోగిమంటల్లో పాల్గొని సాంప్రదాయం వల్ల వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుందని అన్నారు. వాస్తవంగా భోగిమంటల్లో కాల్చాల్సింది పాత వస్తువులను కాదని మనలోని పనికిరాని అలవాట్లు చెడు లక్షణాలని అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం విజయాలు వస్తాయని ఈ భోగి మంటల వెనుక దాగి ఉందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, వార్డ్ సభ్యురాలు కావేటి కవిత అశోక్, తరుణ్, లింగాల హై స్కూల్ అమ్మ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగంపై సీఎం వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : సీఐటీయూ



కొత్తకోట సూర్య న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా రంగంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో డ్రైవర్ల సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత కూడా రవాణా రంగ కార్మికులు, ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇటీవల జరిగిన బహిరంగ సభలో వాహనాలు సిగ్నల్ జంప్ చేసినా లేదా చాలానా పడినా, యజమానికి తెలియకుండా నేరుగా వ్యక్తిగత ఖాతా నుంచి డబ్బులు కట్ చేసే విధానం అమలు చేయాలన్న సీఎం వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ఎలాంటి పర్యవేక్షణ, నిజ నిర్ధారణ లేకుండా అధికారులు ఏకపక్షంగా వాహనదారుడే తప్పు చేసినట్టు నిర్ణయించి డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఆటో కార్మికుడికి సంవత్సరానికి రూ.12,000 జీవన భృతి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, రెండేళ్లు గడిచినా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, సిగ్నల్‌ల వద్ద, రోడ్డు క్రాసింగ్‌ల వద్ద సూచన బోర్డులు లేవని, రోడ్ల విస్తరణ సరిగా జరగడం లేదని తెలిపారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక చోట రవాణా కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం లేదని, యూ టర్న్‌ల వద్ద నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సరిపడా పోలీస్ సిబ్బందిని నియమించలేదని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల నిర్మాణం జరుగుతుండగా, కేవలం ఫైన్లు వేయడం ద్వారానే ప్రమాదాలు తగ్గుతాయనడం శాస్త్రీయంగా సరైనది కాదన్నారు. ముందుగా రోడ్లను సక్రమంగా నిర్మించి, భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట అంబ భవాని డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దేవేందర్ గౌడ్, అధ్యక్షులు విరానాయక్, ఉపాధ్యక్షులు ఎల్లన్న, కోశాధికారి సాదిక్, గౌరవ సభ్యులు శివకృష్ణ, రాంబాబు, టీఎన్ శ్రీనివాస్ రావు, గంగాధర్, గోపాల్ గౌడ్, యాదయ్య, ఆసిఫ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మరికల్‌లో 2026 కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

### - మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్: మండల పరిధిలోని మరికల్ గ్రామంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొల్లె ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర, త్యాగాలు, ప్రజాసేవ లక్ష్యాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఈ క్యాలెండర్ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కొల్లె ఈశ్వర్, మద్ది ఇమాన్, మరికల్ గ్రామ ఉపసర్పంచ్ పల్లపు బాలమ్మ, వార్డు మెంబర్లు వీణ సలీం, వెంకటయ్య, హీనా బేగం, పుట్ట లక్ష్మి పాల్గొన్నారు. మాజీ వార్డు మెంబర్లు పుట్ట వెంకటయ్య, మనమోని శేఖర్, హబీబ్, డాక్టర్ నిరంజన్, బడపాష, షబ్బీర్, నక్క స్వామి, నరేందర్ చారి, మారేడు నారాయణ, పల్లపు వెంకటస్వామి, లింగస్వామి, లింగం గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరేలా సమిష్టిగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, యువతకు అవకాశాలు, పేదల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణతో మరికల్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## సంక్రాంతికి జాగ్రత్తలు కంపల్సరీ : ఎస్సై నాగరాజు



సూర్య మేజర్ న్యూస్: చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ, పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఈ సందర్భంగా అన్నారు. సంక్రాంతి పండగ అంటేనే గాలిపటాల సంబరం అని ఆనందంతో పాటు భద్రత కూడా తీసుకోవాలని, గాలిపటాలు ఎగరవేసే సమయంలో కరెంటు వైర్లు, విద్యుత్ స్తంభాలు, ఎత్తయిన చెట్లు, బిల్డింగులపై ప్రత్యేక తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎత్తైన బిల్డింగులపై నుంచి చిన్న పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో పెద్దలు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని వారి సమక్షంలోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజ నైలాన్ దారం ఎట్టి పరిస్థితుల్లో నిషేధం కాబట్టి ఎవరు కూడా ఉపయోగించకూడదు ఆ దారం ప్రాణాంతకం అని సూచించారు. ఈ చైనా మాంజా నైలాన్ దారం వల్ల మనుషులు మరియు పక్షులు ప్రమాద బారిన పడుతున్నాయి కాబట్టి ఈ చైనా మాంజాదారని ఎవరు కూడా వినియోగించకూడదు ఇది ప్రభుత్వం నిషేధించినదని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. కావున మండల వ్యాప్తంగా ప్రజలు గాలి పటాలు ఎగరవేసే సమయంలో అవసరమైన తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై నాగరాజు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఏ నాగరాజు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రీడలు ఐక్యతకు ప్రతీకలు : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**పెద్దమందడి సూర్య న్యూస్:** క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా మనుషుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు బుధవారం పెద్దమందడి మండల పరిధిలోని ముందరితండాలో బంజారా యువజన సేవా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు, పండుగలు, శుభకార్యముల సమయంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మధ్య ఆత్మస్థైర్యం, సంతోషం పెరుగుతాయని పేర్కొన్నారు ఆటలు గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరిస్తూ నిజమైన క్రీడా స్ఫూర్తిని సాటాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని క్రమశిక్షణను ఇస్తాయని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మణెమ్మ చిన్న నాయక్, ఉప సర్పంచ్ రమేష్ నాయక్, నాయకులు గోపాల్ నాయక్ జగన్ సూర్య మహేష్ కిషన్ పాండు తదితరులు పాల్గొన్నారు

## పెద్దవార్వాల్ కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**గండీడ్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెద్దవార్వాల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు బుధవారం ముగిశాయి. విజయం సాధించిన అంజి టీమ్ కు 10 వేల రూపాయలు బహుమతి అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన ఈటె ఆనంద్ టీంకు 7 వేల రూపాయలు అందజేశారు. టోర్నమెంట్ నిర్వహించిన వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. క్రీడాకారులు స్నేహపూర్వకంగా మెలగాలని, క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం చేకూరుతుందని, నిత్యం క్రీడా సాధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఈటె చెన్నయ్య, ధ్యానమోని అంజిలయ్య, బోయిని వెంకటయ్య, గొల్ల చౌడయ్య, డి.కృష్ణయ్య, శివాజీ,వెంకట్ యాదవ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ ఖాజా బేగం అన్వర్



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో బుధవారం క్రికెట్ టోర్నమెంటును గ్రామ సర్పంచ్ ఖాజా బేగం అన్వర్, విండో మాజీ ప్రెసిడెంట్ బుచ్చారెడ్డి మాజీ సర్పంచ్ సత్యం యాదవ్ ప్రారంభించారు. గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలని వారు పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి ఎంతో కీలకమన్నారు. క్రీడాకారులు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భైరపోగు స్వామి, ఎజ్జు అంజి వార్డ్ మెంబర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

**గండీడ్ మేజర్‌న్యూస్:** విద్యుదాఘాతంతో గేదెమృతి చెందినసంఘటన లింగాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. లింగాయ పల్లి గ్రామానికి చెందిన కత్తెరి గోపాల్ కు చెందిన గేదె బుధవారం మధ్యాహ్నం మేతమేస్తూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద తీగలు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదెలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని గేదె విలువ 90 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.సంఘటన స్థలాన్ని గ్రామ సర్పంచ్ గంగుల పద్మమ్మ సందర్శించి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి తక్షణమే నష్టపరిహారము అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## దేవరపల్లిలో క్రికెట్ పోటీలు



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డిపిఎల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సిఐసి శివకుమార్ ఎస్సై జయన్న హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతాయని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు ,గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్కూల్ తండాలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన స్థానిక సర్పంచ్ ఈ మన్యం

**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల పరిధిలోని స్కూల్ తాండ గ్రామపంచాయతీ లో తాగునీటి సమస్య ఉండటంతో నూతన సర్పంచ్ ఈ మన్యం నాయక్ స్పందించి వెంటనే త్రాగునీటి బోరు బావిలో కొత్త మోటర్ బిగించి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు ముఖ్యంగా హంబోత్ తండా స్కూల్ తండా లకు సమస్య తీర్చినందుకు తాండవాసులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు




## మండలంలో ఘనంగా భోగి వేడుకలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** బుధవారం మండలంలోని గ్రామాలలో భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు, కుటుంబసభ్యులతో ఇండ్లన్నీ కళకళలాడాయి. మహిళలు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా రంగు రంగులతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు తెల్లవారుజాము నుండే ఇంటి ముందు, గ్రామాల కూడళ్లలో భోగిమంటలువేసిజానపద నృత్యాలు చేశారు.

## భోగభాగ్యాలు వెల్లివిరియాలి : సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** సంక్రాంతి పర్వదినాన ప్రతి ఇంట భోగభాగ్యాలు వెల్లివిరియాలని, సుఖ శాంతులతో శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం సంక్రాంతి పర్వదిన సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ మహా ఉమామహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బండలాగుడు పోటీలను సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. పశు సంపద ప్రాధాన్యతే లక్ష్యంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారని సంక్రాంతి పండుగలో పశు సంపద ప్రాధాన్యత ఎంతో చెప్పుకోదగినదని ఆయన అన్నారు. పశు సంపద ప్రాధాన్యతను నొక్కి చెప్పేందుకే సంక్రాంతి అని ఆయన అన్నారు. అనంతరం గెలుపొందిన వృషభ రాజులకు బహుమతులు ప్రధానం చేస్తూ ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాసయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, వార్డ్ మెంబర్లు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: సీఐ



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆత్మకూరు సిఐ శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని మేడపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతాయని ఎస్ఐ జయన్న తెలిపారు. మూడు రోజులపాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నారాయుడు ,ఉపసర్పంచ్ దొరబాబు , వార్డ్ మెంబర్లు, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్సై వేణుగోపాల్



**కోడేరు, సూర్య న్యూస్:** యువతడ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని కోడేరు మండల ఎస్సై వేణుగోపాల్ యువతకు సూచించారు. బుధవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివశంకర వరప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమంది యువతీ యువకులను దేశభక్తియుత పౌరులుగా తీర్చిదిద్దడంలో డివైఎఫ్ఐ కి సాటి లేదని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సబ్సిడీ పత్రాలను అందజేసిన అధికారులు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి కింద 200 యూనిట్ల వరకు, విద్యుత్తు సబ్సిడీ అర్హత పొందిన లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలను బుధవారం ఉదయం విద్యుత్ ఏఈ నరసింహ లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందని అర్హులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ,ప్రభుత్వం అందజేసిన పత్రాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రానికి చెందిన కమ్మరి బాలమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గండీడ్ డెవలప్మెంట్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆమె పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుముడాల చెన్నయ్య, వార్డు మెంబర్ చంద్రయ్య, డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ర్యాకం కేశవులు, బాబ్రీ,బాలవర్ధన్ రెడ్డి,రాజు, ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడేపల్లిలో ముగ్గుల పోటీలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు యువతులు రకరకాల ముగ్గులు వేయడం జరిగింది. ప్రతిభ చాటిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ సెంటర్ మార్కెటింగ్ చైర్మన్ విక్రాంత్ రెడ్డి, మేనేజర్ సురేంద్ర, గ్రామ సర్పంచ్ చెన్నా రాయుడు, ఉపసర్పంచ్ దొరబాబు ,ఎంపీవో శ్రీరామ్ రెడ్డి ,గ్రామ కార్యదర్శి శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్వ సూర్య న్యూస్:** మండలంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘురాం శివంత్ రెడ్డి మరియు స్థానిక ఉప సర్పంచ్ దండు అజయ్ కుమార్ చేతుల మీదగా సూర్య 2026 నూతన క్యాలెండర్‌ను బుధవారం రోజు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్, కృష్ణ, అంజనేయులు, స్థానికులు పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ముఖ్యమైన రోజులు, పండుగలు, సమాచారంతో ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ, సూర్య పత్రిక క్యాలెండర్ ప్రజలకు వారధిగా ప్రతిక్షణం ప్రజల కోసం మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల ప్రజలకు పెద్దలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు తదితర అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కేంద్రంలో వాహానలు తనిఖీ చేసినఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దొంగతనాలు, అక్రమ కార్యకలాపాలను అరికట్టే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతోందని, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న 26 వాహనాలను గుర్తించి, వాటిపై మొత్తం రూ. 21,500/- జరిమానా విధించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి వాహనదారుడు బాధ్యతగా నడుచుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## సనాతన ధర్మానికి ప్రతీకలు పండుగలు : బిఎస్ఎస్ కే సమాజ్ సిఎంసి సభ్యుడు నందు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్:** సనాతన ధర్మానికి పండుగ ప్రతీకలని ఎస్ ఎస్ కే సమాజ్ సి ఎం సి సభ్యుడు, నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్ఎస్‌కే సమాజ్ విద్యార్థి సంఘం ధ్రువపేట్ ఆధ్వర్యంలో శ్రీ భవాని మందిర్ ఆవరణలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని మహిళ లకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్ ఎస్ కె ప్రాంతీయ సమాజ్ సీఎంసి మెంబర్‌నందు నామాజి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మానికి పండుగలు ప్రధానమని అన్నారు. సంస్కృతిని ఎవరు మరువొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు నారాయణ రావు నగరి , మహిళా మండలి అధ్యక్షులు రేణుక భాయ్ సోలాపూర్ సమాజ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## దామరగిద్ద, ఉట్కూరు మండలాలను నారాయణపేట మునిసిఫ్ కోర్టు పరిధిలోకి మార్చాలి

### - కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్



**దామరగిద్ద సూర్య న్యూస్:** 17 తారీకు నుండి మక్తల్ నియోజకవర్గంలో కొత్తగా మున్సిఫ్ కోర్టు ప్రారంభమవుతున్న సందర్భంగా, ఉట్కూరు మండలాన్ని మక్తల్ కోర్టు పరిధిలోకి తీసుకురావడం వల్ల నారాయణపేటకు అనుకొని ఉన్న వల్లంపల్లి నుండి మొదలుకొని తిప్రాస్‌పల్లి, నిడుగుర్తి, అయ్యవారిపల్లి, పెద్దజెట్రాం ఉట్కూర్ మొగ్దూంపూర్ చిన్నపొర్ల పెద్దపో ర్ల కొల్లూరు మొదలగు గ్రామాల ప్రజలకు కక్షిదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయనీ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే కొడంగల్ కోర్టు పరిధి నుండి వేరుచేసి కోసిగిలో కొత్త కోర్టు ఏర్పాటు చేయడం వల్ల ఆ పరిధిలో దామరగిద్ద మండలం ఉండడంవల్ల దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు కూడా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు మండలాల ప్రజలు నిత్యము ఏదో ఒక పని కొరకు నిరంతరం నారాయణపేట లోనే ఉంటారు సబ్ రిజిస్టర్ ఆర్డీవో పంచాయతీ రాజ్ తదితర జిల్లా స్థాయి కార్యాలయాలలో వివిధ పనుల కొరకు నారాయణపేటకు వస్తూ ఉంటారు.కావున రాష్ట్ర ప్రభుత్వము, హైకోర్టు ఉన్నతాధికారులు ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నారాయణపేట మున్సిఫ్ కోర్టు పరిధిలోకి ఇటు మక్తల్ కోర్టు నుండి ఉట్కూరును అటు కోసిగి కోట్లు ఉంటే దామరగిద్ద మండలం తీసుకురావాలని ఆయా మండలాల ప్రజలు మరియు కక్ష దారుల తరఫున డిమాండ్ చేస్తున్నమని అయన అన్నారు.

## జాతీయస్థాయి జిమ్నాస్టిక్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారుడు



**మక్తల్ సూర్య న్యూస్** పట్టణం ఆనంపల్లి గేరికి చెందిన అతి పేద కుటుంబం కూలి పని చేసే నీలిగిరి వికలాంగురాలు నీలి అంజమ్మ కుమారుడు నీలి శివశంకర్ విశ్రాంత పిఈటి బి.గోపాలం దగ్గర 2019 , మే నెల వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడా పాఠశాలకు సంబంధించిన 9 క్రీడ అంశాలలో మెరుగైన శిక్షణ పొంది, 2019లో కరీంనగర్ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం పొంది,. అక్కడ జిమ్నాస్టిక్స్ కోచ్ విక్రమ్ దగ్గర జిమ్నాస్టిక్స్ క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, 2021 నుండి రాష్ట్రస్థాయి జిమ్నా స్టిక్స్ క్రీడలలో పాల్గొంటూ, 2024లో కరీంనగర్లో జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలలో వెండి పథకం సాధించి, జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలకు ఎంపికై చెన్నైలో జరిగిన క్రీడలలో పాల్గొన్నాడు. ప్రస్తుతము శివశంకర్ కరీంనగర్ క్రీడా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. శివశంకర్ గత నవంబర్ లో3 నుండి 5వరకు వరంగల్ హనుమకొండలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 19 ఓపెన్ టు ఆల్ బాలుర విభాగంలో జిమ్ నా స్టిక్స్ ఆక్రో బెటిక్స్ క్రీడలలో క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను ప్రదర్శించి బంగారు పథకం పొంది, జాతీయస్థాయి జమున స్టిక్స్ క్రీడలకు ఎంపికై, ఈ నెల 16 నుండి 19 వరకు వెస్ట్ బెంగాల్ కలకత్తాలో జరుగు జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలలో పాల్గొనబోతున్న సందర్భంగా , ఈనెల 13న నీలి శివశంకరును విశ్రాంత పీఈటి బి.గోపాలం మక్తల్ లో ఘనంగా సన్మానించి అభినందించి, శివశంకర్ జాతీయస్థాయిలో రాణించి, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ఎదగాలని ఆశీర్వదించి, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. నీలి శివ శంకర్ మాట్లాడుతూ... నా ఆశయం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించి, మా పేద కుటుంబాన్ని పోషించాలని నా ప్రథమ కర్తవ్యం అని అన్నారు.నీలిగిరి మాట్లాడుతూ విశ్రాంత పిఈటి బి. గోపాలం కృషి, సహకారం ఫలితంగా నా కూతురు నందిని, నా కొడుకు శివ శంకర్ క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది, జాతీయ స్థాయి క్రీడలలో అక్క తమ్ముడు రాణిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, బి.గోపాలం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్రాంతి ముగ్గులు సంప్రదాయాల ప్రతిరూపం : మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

### - ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు ప్రదానం



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మరికల్ గ్రామ పరిధిలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గులు మన తెలుగు సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ తెలుగింటి ఆడపడుచులకు ఎంతో ప్రత్యేకమైనదని, తెలుగురాష్ట్రాల్లో ఈ పండుగను సంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా సుమారు పదిహేను రోజుల పాటు ఇళ్ల ముందర రంగురంగుల ముగ్గులు వేస్తూ తమ ఆనందం, సంతోషం, భావోద్వేగాలను వ్యక్తపరచడం మన పూర్వీకుల నుంచి వచ్చిన గొప్ప సంప్రదాయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు చేరుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ బహుమతిగా ఐదు వేల రూపాయలను మన్నెముని రాధికకు, ద్వితీయ బహుమతిగా మూడు వేల రూపాయలను వాయిల వసంతకు, తృతీయ బహుమతిగా రెండు వేల రూపాయలను కావలి మమతకు, నాల్గవ బహుమతిగా వెయ్యి రూపాయలను ప్రణీతకు, ఐదవ బహుమతిగా వెయ్యి రూపాయలను కావలి చెన్నమ్మకు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఐదు వందల రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొల్లె ఈశ్వర్, మడ్డి ఇమాన్, మరికల్ గ్రామ ఉపసర్పంచ్ పల్లపు బాలమ్మ, వార్డు సభ్యులు ఎం.డి. సలీం, వెంకటయ్య, హీనా బేగం, పుట్ట లక్ష్మి, మాజీ వార్డు సభ్యులు పుట్ట వెంకటయ్య, మనమోని శేఖర్, హబీబ్, డాక్టర్ నిరంజన్, బడపాష, షబ్బీర్, నక్క స్వామి, నరేందర్ చారి, మారేడు నారాయణ, పల్లపు వెంకటస్వామి, లింగస్వామి, రఫీ, ఏడుపుల స్వామి, లింగం గౌడ్, బొల్లె వీరస్వామి, ఎం.డి. షఫీతో పాటు గ్రామ యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముగ్గుల పోటీలతో మరికల్ గ్రామంలో సంక్రాంతి పండుగ మరింత శోభాయమానంగా మారిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## అయిజ మున్సిపాలిటీ మార్పే లక్ష్యం: బీజేపీ సమగ్ర ఎన్నికల మేనిఫెస్టో విడుదల



**ఐజ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీని సర్వతోముఖాభివృద్ధి చేసి, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. బుధవారం దుర్గ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పట్టణ మరియు మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, అయిజ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని, ప్రజలు అఖండ మెజారిటీతో తమ చైర్మన్ అభ్యర్థిని గెలిపిస్తే బాధ్యతగా ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. “ఇది కేవలం మాటల హామీ కాదు.. అయిజ భవిష్యత్తు కోసం బీజేపీ ఇస్తున్న బాధ్యత” అని ఆయన పేర్కొన్నారు. ఈ మేనిఫెస్టోలో భాగంగా 30 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, కొత్తకోట -- మంత్రాలయం అంతరాష్ట్ర రహదారిని అయిజ మీదుగా తీసుకురావడం, మున్సిపాలిటీలో కోర్టు, ఫైర్ స్టేషన్ మరియు పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వీటితో పాటు ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా వసతి గృహాలు, లైబ్రరీ, మరియు క్రీడా మైదానాల ఏర్పాటు వంటి అంశాలను పొందుపరిచారు. పట్టణమంతటా సీసీ రోడ్లు, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, 20 వార్డులను 30 వార్డులుగా విస్తరిస్తామని వెల్లడించారు. బీసీలకు కేటాయించిన ప్లాట్లలో మౌలిక సదుపాయాలు, అంగన్వాడీలకు సొంత భవనాలు, మరియు పర్దీపురం డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం వంటి ప్రజా సమస్యలపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, జిల్లా నాయకులు ప్రదీప్ స్వామి, లక్ష్మణ్ గౌడ్, నాగరాజు, రాజశేఖర్, లక్ష్మణాచారి, రఘు, వీరేష్, భీమన్న, వీర రాఘవరెడ్డి, వెంకటేష్, రాఘవేంద్ర తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దకారుపాములలో సంక్రాంతి సందడి

## - ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శాఖా వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో జనవరి 14వ తేదీ సాయంత్రం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం, శాఖా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన శ్రీ ముచ్చు గోవిందు ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా పాల్గొన్న శ్రీ ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ పండుగల ప్రాముఖ్యతను వివరించారు. సంక్రాంతి వంటి పండుగల వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలు, ప్రకృతి మనిషి అనుబంధం, వ్యవసాయ ప్రాధాన్యతను సవివరంగా తెలియజేశారు. అలాగే ఆర్ఎస్ఎస్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఇదే సందర్భంలో స్వదేశీ భావన, కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అనే పంచ పరివర్తన్ అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఈ విలువలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు, గ్రామ పెద్దలు, యువతతో పాటు గ్రామ ప్రజలు కలిపి దాదాపు వంద మంది వరకు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. సంక్రాంతి పండుగ సందడి, జాతీయ భావజాలంతో పెద్ద కారుపాముల గ్రామం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది.

# గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు సందేశ పత్రాలు అందజేత



**మద్దూరు సూర్య న్యూస్:** ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ సంబంధించిన ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులకు మొమినాపూర్ సర్పంచ్ గూళ్ళ శ్రీదేవి రవికుమార్ ప్రభుత్వం అందించిన సందేశ పత్రాలను బుధవారము లబ్ధిదారులకు అందించారు సర్పంచ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 199 సర్వీస్ లకు గృహజ్యోతి పథకం పత్రాలు అందించడం జరిగిందన్నారు ఈ పథకం వరం లాంటిది అన్నారు ప్రతి ఒక్క కుటుంబానికి ఈ పథకం వర్తించేటట్టు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లబ్ధిదారుల తదితరులు

# మత్స సహకార యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



**శ్రీరంగాపురం సూర్యన్యూస్;** శ్రీరంగాపురం మండల కేంద్రంలో మత్స్య సహకార యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సోప్పరి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతులు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల రంగవల్లులను వేశారని,ప్రథమ బహుమతి మనీష కు దాత చుక్క రాములు, ద్వితీయ బహుమతి కృష్ణవేణికి దాత కాళ్ళ బాలకృష్ణ, తృతీయ బహుమతి మానస పుష్పలత లకు దాతలు నాగరాజు,మేకల రంగస్వామి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. మత్స సహకార సంఘ సభ్యులు మా ట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రకృతితో ముడిపడిందని, రంగవల్లులలో యువతులు చక్కగా ప్రకృతి దృశ్యాలను చిత్రీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఖాజ,మత్స్య సహకార సంఘ పెద్దలు కృష్ణయ్య, రఘు, మూర్తి, ఆంజనేయులు, వెంకటయ్య, పెద్ద బుచ్చన్న మరియు ఆర్గనైజర్స్ లోకేష్,శరత్ కుమార్ యువకులు మరియు యువతులు పాల్గొన్నారు.

# హైమాస్ట్ లైట్ల ఏర్పాటు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెల్కపల్లి మండల కేంద్రంలో బుధవారం నాలుగు చోట్ల హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు, సర్పంచి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మల్లలమ్మ గుడి, బస్టాండ్, ఒకటి, ఎనిమిదో వార్డులు ప్రధాన చౌరస్తాలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచి చంద్రశేఖర్ తెలిపారు, సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఒక్కో హైమాస్టలైట్ కు రూపాయలు ఒక లక్ష చొప్పున నాలుగు లక్షలునిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు ప్రజలకు అంధకారం చీకట్లు తొలగిస్తూ హైమాస్ట్ లైట్లు బిగించి ప్రజల రాకపోకలకు గల అంధకారం సమస్యను తొలగించామని తెలిపారు, త్వరలోనే మరికొన్ని చోట్ల హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా మొరం మట్టిని తరలిస్తున్న ఇసుక టిప్పర్ల పట్టివేత ఎస్ఐ : పి. రాజు




**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కాను కుర్తి గుట్ట దగ్గర ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మొరం మట్టిని తరలిస్తున్న రెండు కాళీ టిప్పర్లను, మరియు ఒకటి లోడ్ అయిన టిప్పర్ను దామరగిద్ద పోలీసు సిబ్బంది పక్క సమాచారంతో టీజీ 38 టి 0695 టీజీ 38 టి 2277 కే ఏ 52 బి 2899 వీటి యజమానులు నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామం శివకుమార్ గౌడ్ మరియు రమేష్ అలాగే షేర్నపల్లి గ్రామానికి చెందిన డ్యాముల కిరణ్ కుమార్ కు చెందినవిగా గుర్తించి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. రాజు తెలిపారు.

# సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు



**సూర్యమేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిన్నంబావి మండలం లోని అమ్మాయి పల్లి గ్రామంలో భోగి పండుగ శుభసందర్భంగా ముగ్గుల పోటీలను ఎంతో ఆడంబరంగా నిర్వహించరు. భోగి పండుగను పురస్కరించుకొని మన గ్రామంలో రంగురంగుల ముగ్గులతో గ్రామ మహిళలు యువతలు ఉత్సాహంగా పాల్గొని ఈ ముగ్గుల పోటీను విజయవంతం చేశారు. అలాగే పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ కవిత, వాడు మెంబర్లు ఉప సర్పంచ్ మాధవి, మరియు మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ సూర్య న్యూస్.** మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే మైసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు బుధవారం విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు . గ్రామ సర్పంచ్. ధన్ సింగ్ నాయక్ 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు వారి వెంట. తిరుపతయ్య గౌడ్. బచ్చన్న గౌడ్. బుచ్చయ్య యాదవ్. కమ్మరీ రామకృష్ణ. మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ.. బహుమతుల ప్రదానం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో సంక్రాంతి నీ పురష్కరించు కుని మహిళలకు బుధవారం బిజెపి మాజీ కౌన్సిలర్లు బి.సుజాత కృష్ణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించా రు.ఈ పోటిల్లో గెలుపొందిన విజేతలు మొదటి బహుమతి అనసూయ,రెండవ బహుమ తి వేంకటేశ్వరమ్మ,మూడో బహుమతి నాలమ్మలకు ప్రదానం చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సనాతన ధర్మానికి పండుగలు ప్రతికలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులుటి. ఆశప్ప, లక్ష్మన్, సురేష్, భింరాజ్, నర్సింహ, ఆనంద్, ఆంజనేయులు, లింగరాజు, అశోక్, భారత్, రమేష్, ఓంకార్, కార్తిక్, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు వేయడం మానసిక ప్రశాంతతకు దోహదం

## - ఎంసీ తండా సర్పంచ్ నిరంజన్



**లింగాల, మేజర్న్యూస్:** రంగులతో ముగ్గులు వేయడం మానసిక ప్రశాంతతకు దోహదం పడుతుందని ఎంసీ తాండ నిరంజన్ అన్నారు. బుధవారం భోగి పర్వదినాన ఎంసీ తండాలో ముగ్గుల పోటీలను నిర్వహిం చారు. తెలుగు సంస్కృతికి ప్రతిబిం బించేలా విద్యార్థినులు, యువతులు, మహిళలు వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకు న్నాయి. పల్లె సంస్కృతి సాంప్రదాయం వర్తమాన అంశాలు, రైతులు జవానుల సేవలు గుర్తించేలా తీర్చిదిద్దిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేసేలా సంక్రాంతి సంబరాల పేరిట రంగవల్లుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. దాగి ఉన్న అంతర్గత ప్రతిభను ప్రోత్సహిం చేందుకు నైపుణ్య అభివృద్ధికి ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

## పార్మ రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధిసూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన(రైతు రిజిస్ట్రేషన్ / ఫార్మర్ ఐ.డి) కార్యక్రమంలో ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఎందుకు అవసరం ?కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రైతులకు సులభంగా అందించుటకు పి ఎం కిషాన్ సహాయానికి ఫార్మర్ ఐ.డి తప్పనిసరి,రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుటకు భూమి, సబ్సిడీలు, రుణాలు మరియు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలుకై ఒకేఐ.డి ద్వారా రైతుకు సంబంధించిన సమాచారం భద్రంగా భద్రపరచుటకు భవిష్యత్ ప్రభుత్వ ప్రయోజనాలు సులభంగా అందుటకుస్మార్ట్ గవర్నెన్స్ లో భాగంగారైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) కు అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు నంబర్ ,భూమి పాసుబుక్ వివరాలు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ (ఓటీపీ కోసం)రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఎక్కడ, ఎలా చేసుకోవాలి ?ఇప్పటివరకు మీ--సేవ కేంద్రాలలో కేవలం రూ. 15/- మాత్రమే (అన్ని పన్నులు కలుపుకొని) చెల్లించి నమోదు చేసుకోవచ్చు. అలాగే రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అందువల్ల నారాయణపేట జిల్లాలోని ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ తరపున విజ్ఞప్తి చేయడమైనది.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్



**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని మొగలి రావులచెరువు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ గ్రామ సర్పంచ్ ఆర్ జయమ్మ సోమేశ్వర్ రెడ్డి బుధవారం నాడు నూతన సంవత్సర భోగి పండుగ సందర్భంగా సూర్య దినపత్రిక క్యాలెండర్ వారి చేతుల మీదిగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల సూర్య విలేఖరి సుధాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పెద్దకారుపాములలో సంక్రాంతి సందడి

### - ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శాఖా వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో జనవరి 14వ తేదీ సాయంత్రం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం, శాఖా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన శ్రీ ముచ్చు గోవిందు ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న శ్రీ ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ పండుగల ప్రాముఖ్యతను వివరించారు. సంక్రాంతి వంటి పండుగల వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలు, ప్రకృతి మనిషి అనుబంధం, వ్యవసాయ ప్రాధాన్యతను సవివరంగా తెలియజేశారు. అలాగే ఆర్ఎస్ఎస్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఇదే సందర్భంలో స్వదేశీ భావన, కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అనే పంచ పరివర్తన్ అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఈ విలువలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు, గ్రామ పెద్దలు, యువతతో పాటు గ్రామ ప్రజలు కలిపి దాదాపు వంద మంది వరకు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. సంక్రాంతి పండుగ సందడి, జాతీయ భావజాలంతో పెద్ద కారుపాముల గ్రామం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది.

# చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా ముగ్గుల పోటీలు

### - గంట్రావుపల్లిలో సంక్రాంతి సందడి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** గంట్రావుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో రంగవల్లి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతుల కోసం ఏర్పాటు చేసిన ఈ పోటీలకు గ్రామంలోని మహిళల నుంచి విశేష స్పందన లభించగా, సుమారు 12 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో కళకళలాడింది. పోటీదారులు సంప్రదాయక, ధార్మిక ముగ్గులు, చుక్కల ముగ్గులు సామాజిక అంశాలను ప్రతిబింబించే చిత్రాలను ముగ్గుల రూపంలో అత్యంత ఆకర్షణీయంగా వేశారు. సంక్రాంతి పండుగ వాతావరణానికి అనుగుణంగా ఆలయ పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మద్దెల రాజు, బాపనిపల్లి నరసింహ, నారాయణ, శ్రీను, సాయిరాం గార్లు సమన్వయంతో నిర్వహించారు. గ్రామంలోని సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడటం, హిందూ ధార్మిక కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇవ్వడం, మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ముగ్గులలో ప్రతిభ కనబరిచిన మహిళలను న్యాయనిర్ణేతలు ఎంపిక చేసి విజేతలను ప్రకటించారు. ప్రథమ బహుమతిగా రూ.2000లను బాపనుపల్లి పావని (సత్యనారాయణ కుమార్తె)కు, ద్వితీయ బహుమతిగా రూ.1500లను జంగిడి వైష్ణవి (చంద్రయ్య భార్య)కు, తృతీయ బహుమతిగా రూ.1200లను వసంత లక్ష్మీపార్వతి (వెంకట్ స్వామి కుమార్తె)కు అందజేశారు. నాల్గవ బహుమతిగా రూ.1000లను గుంటి శిరీష (చంద్రయ్య కుమార్తె)కు, ఐదవ బహుమతిగా రూ.800లను బాపనపల్లి శ్రావణి (సాయిరాం కుమార్తె)కు అందజేశారు. ప్రథమ బహుమతిని బీజేపీ 5వ వార్డు మెంబర్ దేశమోని కమల గారి చేతుల మీదుగా, ద్వితీయ బహుమతిని బీజేపీ నాయకులు లోకి నేను శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. తృతీయ, నాల్గవ, ఐదవ బహుమతులను బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోట్ల సుధాకర్ రావు, గ్రామ పెద్దలు బాబు రావు, బీజేపీ వార్డు మెంబర్ సత్యనారాయణ గార్ల చేతుల మీదుగా ప్రదానం చేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గంట్రావుపల్లి గ్రామంలో సాంస్కృతిక సంప్రదాయాలు ఇంకా సజీవంగా కొనసాగుతున్నాయనడానికి ఈ రంగవల్లి పోటీలు నిదర్శనంగా నిలిచాయి.

## అట్టహాసంగా మదాసి కురువ - మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో మదాసి కురువ -- మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఐజ నడిబొడ్డున ఉన్న రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం నాయకులు, మేధావులు, విద్యార్థులు కలిసి ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐజ మండల కేంద్రం మదాసి కురువ - మదారి కురువ నినాదాలతో హోరెత్తింది. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని తమ కుల ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా సంఘం అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్ , ఉపాధ్యక్షులు రామపురం తిక్కయ్య , తనగల మధు , వర్కింగ్ ప్రెసిడెంట్ కోవెలదిన్నె తిక్కయ్య , ప్రధాన కార్యదర్శి రవి ప్రకాష్, జాయింట్ సెక్రెటరీ మల్లికార్జున మరియు ఐజ మండల అధ్యక్షుడు ఉప్పల రాజేష్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు, విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అందరి సమిష్టి సహకారంతో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చరిత్రాత్మకంగా, విజయవంతంగా ముగిసిందని నాయకులు పేర్కొన్నారు.

# సీఎం చేసిన వ్యాఖ్యలను వెనకకు తీసుకోవాలి

### - తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్ఫర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్లు



**సూర్య ఉండవెల్లిన్యూస్:** రవాణా రంగంపైరాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్ఫర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి గారు నిన్న జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి వెహికల్ సిగ్నల్ జంపు చేసిన లేదా చలానా వేసిన యజమానునికి తెలియకుండానే తన వ్యక్తిగత ఖాతా నుండి డబ్బులు కట్టయ్యే పద్ధతిని చే యాలని సభాముఖంగా ప్రకటించడం సరైనది కాదని అన్నారు. ఎలాంటి పర్యవేక్షణ నిజ నిర్ధారణ చేయకుండా రవణరంగంపై ఏకపక్ష వాక్యాలు చేయడం సరేంది కాదనన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే క్షణమే ఎన్నికల్లో ప్రకటించిన విధంగా సంవత్సరానికి 12,000 జీవన భృతి చెల్లించాలని రావణ రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోడ్డు రవాణా పరిస్థితి అధ్వానంగా ఉందని విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నాయని సిగ్నల్స్ దగ్గర రోడ్డు క్రాస్ సింగ్ల దగ్గర ఇక బోర్డులు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరిచారు విచ్చలవిడిగా జరుగుతున్న కబ్జాలను అధికార యంత్రాంగం అడ్డుకోవడం లేదని ఫలితంగా విశాలమైన రోడ్డు లేకపోవడంతో కార్మికుల ప్రజలకు ప్రమాదాలకు గురి అవుతున్నారని వారి విమర్శించారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒకచోట కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని యూటర్స్ దగ్గర నియంత్రణ పెంచాలని ట్రాఫిక్ నియంత్రణకు తగ్గట్టు పోలీసులను నియమించాలని రోడ్డు వెడల్పు స్పీడ్ బ్రేకర్స్ ప్రమాణ హెచ్చరికలు చేయాలని డిమా?

## పండగ సాయన్న విగ్రహా ఆవిష్కరణ

**కోస్గి సూర్యన్యూస్:** తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరుగాంచిన పండగ సాయన్న విగ్రహా ఆవిష్కరణ కార్యకమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం కోస్గి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డి పల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పండగ సాయన్న తెలంగాణలోని నవాబుపేట్ మండలంలో పుట్టి అణగారిన వర్గాల కోసం పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహానియుడన్నారు. ముదిరాజ్ జాతికి గర్వకారణంగా నిలిచిన పండగ సాయన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో పండగ సాయన్న ముని మనవడు యాదన్న ముదిరాజ్, పండుగ సాయన్న సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎస్ వేణుగోపాల్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుడుం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్నారెడ్డి,పోతిరెడ్డి పల్లి బాలరాజు, బాలేష్,శ్రీనివాస్, సాగర్,వెంకటేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎదుల విజయ్ కుమార్, ముదిరాజ్ కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉచిత కరెంటు పైకరపత్రాలు పంపిణీ

### - గ్రామ సర్పంచ్ మ్యాకలి వెంకటమ్మ హన్మంతు



**దామరగిద్ద సూర్యన్యూస్ :** వత్తు గుండ్ల గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ వెంకటమ్మ హన్మంతు ఉప సర్పంచ్ అనిత లైన్ మెన్ రాము వార్డు మెంబర్లు లాలప్ప బి.ఆనందమ్మ వెంకటేష్ తోపాటు గ్రామస్తులు అశోక్ విజయ్ ,ఉదయ్ భగవంతు గొల్ల చిన్న కన్కప్ప బి.సాయిలు మ్యకాలి సాయిలు బి.వెంకటప్ప ఆర్ వెంకటప్పభీమయ్య సీ.వెంకటేష్ తదితరులు ,ఉచిత కరెంటు పై ప్రజా సంక్షేమ ప్రభుత్వం కరపత్రం ఇంటికి పంపిణీఅబశ్రీశ్రీ చేశారు

## దుప్పటిగట్టు గ్రామంలో వెలిగిన వీది దీపాలు



**మద్దూరు సూర్యన్యూస్:** సంక్రాంతి పండుగ వేలలో రాత్రి పూట ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గమనించి గ్రామ సర్పంచ్ గోనెలవెంకటయ్య బుధవారం వీధి దీపాలు బిగించి నట్లు అయాన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధం వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్,గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రేపటి శ్రీనివాస కల్యాణం కోసం భారీ ఏర్పాట్లు

నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబాభవానీ ఆలయంలో ఈ నెల 16 న లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్న శ్రీ శ్రీనివాస కల్యాణం కోసం భారీ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా కల్యాణం నిర్వాహకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,గాయత్రి దంపతులు మాట్లాడుతు శ్రీనివాస కల్యాణం లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శ్రీ అంబాభవాని ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 6గంటలకు శ్రీనివాస కల్యాణం జరుగుతుందనీ తెలిపారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు.శ్రీనివాస కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీనివాస కల్యాణం చూసి తరించాలని కోరారు.

## పేకాట స్థావరం పై దాడి : సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పబ్బతి రమేష్

**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల పరిధిలోని పెద్దకడ్మూర్ గ్రామంలో చట్టవిరుద్ధంగా పేకాట ఆడుతున్న వారిపై నర్వ ఎస్సై పబ్బతి రమేష్, వారి సిబ్బంది బుధవారం రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పబ్బతి రమేష్ మరియు వారి సిబ్బందితో కలిసి పెద్దకడ్మూర్ గ్రామంలోని మెతుకు రాజు ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, అక్కడ అందర్-బహర్ (పేకాట) ఆటను డబ్బులు పెట్టి ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు 1. మెతుకు రాజు, 2. బోయ ఆంజనేయులు, 3. మాల సత్యం, 4.ఖాసీం, 5. లక్కల మోహన్ గౌడ్ మరియు 6. లంబాడి వెంకటయ్య లు పట్టుబడ్డారు. పోలీసులు అక్కడి నుండి రూ. 8,330/- నగదు మరియు 52 కార్డులు కలిగిన రెండు సెట్ల పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను అదుపులోకి తీసుకొని, మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి జూద కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని నర్వ ఎస్సై పబ్బతి రమేష్ హెచ్చరించారు.

# చంద్రబండ తండాలో సంక్రాంతి సందడి

### - మహిళలు, విద్యార్థినీలతో ఘనంగా ముగ్గుల పోటీలు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పెద్దకొత్తపల్లి మండలంలోని చంద్రబండ తండా గ్రామంలో మహిళలు, విద్యార్థినీలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్, కేతావత్ శంకర్ నాయక్ నాయకత్వంలో, రిటైర్డ్ ఏఎస్ఐ కేతావత్ బోజ్యా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం ఉత్సాహభరితంగా జరిగింది. భోగి, సంక్రాంతి పండుగ సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు, విద్యార్థినీలు వారికి కేటాయించిన ప్రదేశాల్లో రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. సంప్రదాయ విలువలు, గ్రామీణ సంస్కృతి ప్రతిఫలించే విధంగా వేసిన ముగ్గులు పండుగ వాతావరణానికి మరింత శోభను తీసుకొచ్చాయి. గ్రామం మొత్తం పండుగ కళతో కళకళలాడింది.ఈ ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా యూటీఎఫ్ నాయకులు పాత్లావత్ లక్ష్మణ్ నాయక్ (ఉపాధ్యాయులు), కేతావత్ శంకర్ నాయక్ (ఉపాధ్యాయులు), మూడావత్ రమేష్ (ఉపాధ్యాయులు)తో పాటు గిరిజన నాయకులు పాత్లావత్ గోవిందు నాయక్, వడిత్య గోపాల్ నాయక్‌లు వ్యవహరించారు. పోటీల్లో పాల్గొన్న వారి ప్రతిభను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు.పోటీల్లో మొదటి విజేతగా మూడావత్ నందు (తండ్రి మూడావత్ బాలు నాయక్), రెండవ విజేతగా కేళావత్ ప్రియాంక (తండ్రి కేళావత్ తిరుపతయ్య), మూడవ విజేతగా జరుపుల ప్రమీల (తండ్రి జరుపుల శక్రూ నాయక్), నాల్గవ విజేతగా కేతావత్ శ్రావణి (తండ్రి కేతావత్ లాల్యా నాయక్) విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు మూడావత్ శంకరమ్మ, హన్మంతు నాయక్, జరుపుల బుట్టి, తారు నాయక్, కేతావత్ గేమ్యా నాయక్, కేళావత్ లచ్చు నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, కేతావత్ నరసింహా నాయక్, కోడావత్ సోమ్లా నాయక్, కేళావత్ శ్రీనివాసులు నాయక్, మూడావత్ బాలు నాయక్, కేతావత్ లాల్యా నాయక్, కేతావత్ శంకర్ నాయక్, కోడావత్ రాంలాల్ నాయక్, కేతావత్ రామశీల నాయక్, కేతావత్ సోమాని నాయక్, జరుపుల నరేష్ నాయక్, కేతావత్ శివుడు నాయక్, కేతావత్ సాయి కుమార్, జరుపుల గణేష్ నాయక్, కేళావత్ బాలాజీ నాయక్, కేతావత్ గిరి నాయక్, కేతావత్ నితీన్ నాయక్, కేతావత్ చరణ్ నాయక్, జరుపుల శ్రీను నాయక్, జరుపుల శినా నాయక్ తదితరులు పాల్గొన్నారు.మహిళలు, విద్యార్థినీల్లోని సృజనాత్మకతను వెలికితీయడం, సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడమే ఈ ముగ్గుల పోటీల ప్రధాన ఉద్దేశమని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంతో చంద్రబండ తండా గ్రామంలో సంక్రాంతి సంబరాలు మరింత ఉత్సాహంగా సాగాయి.

## పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### - రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి - రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

### - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నా రెడ్డి - శాసనసభ్యులు.తూడి మెగా రెడ్డి







**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి.15 కోట్లతో వివిధ వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, మరియు జంక్షన్ల అభివృద్ధి పనులకు మంత్రులు. ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు.1.20 కోట్లతో చేపట్టనున్న స్టోమ్ వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.బస్టాండ్ లో రూ. కోటి వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 2000 టన్నుల సామర్థ్యం గల గోదామును ప్రారంభించారు. అనంతరం పట్టణంలో.1.75 కోట్లతో 40 కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. పెబ్బేరు మండల తోమాలపల్లి గ్రామ శివారులో .1.76 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం. మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి.సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి. మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్. పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు. కొంతం దయాకర్ రెడ్డి. రంజిత్..తాసిల్దార్ మురళి గౌడ్ ప్రవీణ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్. ఏడి చంద్రమౌళి. విద్యుత్ శాఖ ఏఈ.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది ; జగన్నాథం నాయుడు



**శ్రీరంగాపూర్ సూర్యన్యూస్;** మండలం పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో అనారోగ్యం కారణంగా మరణించినటువంటి ఈరపాగా వెంకటయ్య గ్రామంలో ప్రతి ఒక్కరిని, నవ్వుతూ పలకరిస్తూ, అలాగే బి ఆర్ ఎస్ పార్టీలో ఒక కార్యకర్తగా, లీడర్ గా ఉన్నటువంటి వెంకటయ్య బుధవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయశీ తెలుసుకున్న మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బి జగన్నాథం నాయుడు వెంటనే మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి వెంకటయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వెంకటయ్య భార్యకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే ఇటీవల చనిపోయినటువంటి చాకలి నాగమ్మ ఈమె కుటుంబానికి సంబంధించిన చాకలి బుడ్డమ్మ కి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం నాయుడు, బోయ జగతి, ఈరపాగా కృష్ణ, డాక్టర్ సురేష్, టైలర్ఈరపాగావెంకటేష్, ఎరుకలిలోకి బొడ్డుపల్లి జానకి రాములు, వార్డు మెంబర్లు అశోక్, ఈశ్వర్. పరశురాముడు బోయ బాలస్వామి, బోయ రఘు, మంగలి రఘు, ఈరపాగా నిరంజన్, గుడిసె ధర్మ,,ఈరపాగా రామకృష్ణ ఈశ్వర్, బెక్కెం శ్రీను, బొడ్డుపల్లి చంద్రయ్య, లక్ష్మీనారాయణ, కళ్యాణ్, సాయి, పవన్, ఈరపాగ ఉషాన్, మరియు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** ఈనెల17వ తేదీన మహబూబ్‌నగర్ పట్టణంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయుటకు విచ్చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవిఎస్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న బహిరంగ సభకు, అలాగే మల్లెబోయినిపల్లి సమీపంలో హెలీప్యాడ్ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పర్యవేక్షించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

**- ముఖ్యఅతిథిగా హాజరైన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ : డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి**



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండలపరిధిలోని కందెన్‌పల్లి గ్రామంలో బుధవారం మకరసంక్రాంతి పురస్కరించుకొని శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఉదయం శివాలయం నుండి జల్ది బిందె కార్యక్రమం గ్రామ పురవీధుల గుండా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు కొనసాగింది.పవిత్ర జలాలతో స్వామి వారికీ అభిషేకం చేసి కేతమ్మ మేడాలమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని గ్రామ యాదవ సంఘం పెద్దలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. భక్తులందరికీ తీర్థ అన్న ప్రసాదాలు అందజేశారు.

## సిపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన సర్పంచ్, ఉపసర్పంచ్



**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల పరిధిలోని చాకల్ వాని పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని సీపీఎల్ చాకల్ వాని పల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ గ్రామ సర్పంచ్ బి. రాజ్ కుమార్ మరియు ఉపసర్పంచ్ జి. శ్రీనివాస్ టాస్ ఎగురవేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడలలో కూడా మంచి నైపుణ్యం కలిగి ఉండాలని,అలాగే క్రీడాకారులకు, గ్రామ ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆటలో గెలుపొందిన ప్రతి మ్యాచ్ కు మ్యాన్ అఫ్ థ మ్యాచ్ అలాగే ఫైనల్ మ్యాచ్ కు మ్యాన్ అఫ్ ద సీరీస్ ఉండునని,మొదటి బహుమతి 6000/-రూపాయలు కప్ మరియు రెండవ బాహుమతి 4000/- కప్ ఇవ్వడం జరుగుతుందని మ్యాచ్ నిర్వాహకులు తెలియజేశారు.అలాగే మొదటి జట్టులో మ్యాన్ అఫ్ ద మ్యాచ్ బి హరీష్ కుమార్ 52 రన్స్‌కు ఇవ్వడం జరిగింది.

# రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- దేవరకద్ర మున్సిపాలిటీ లోని 25 కోట్ల రూపాయల సీసీ నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- రాష్ట్ర రోడ్డు బావనాల నిర్మాణ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .పశుసంవర్ధక క్రీడల శాఖ. మంత్రి వాకిటి శ్రీహరి.ఎమ్మెల్యే జిఎంఆర్**





**దేవరకద్ర సూర్య న్యూస్:** రాష్ట్రంలో రాబోయేది మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే అని దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇప్పటివరకు శూన్యం అయిందని ఈరోజు ఈ దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు. 25 కోట్ల రూపాయలకు విధులు మంజూరు చేస్తూ ప్రారంభం కార్యక్రమాలు చేపడుతున్నామని. నియోజకవర్గం ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. వాకిటి శ్రీహరి. ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి.లు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ . దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మున్సిపాలిటీకి సంబంధించి.10 కోట్ల రూపాయల నిధులతో. ఆర్ఓబి. క్రింద సి.సి. రోడ్లు మరియు పార్కింగ్ సుందరీకరణ ఫుట్ పాత్, ల్యాండ్ స్కేపింగ్ మరియు మెయిన్ రోడ్ అభివృద్ధి నిర్మాణ పనులకు.మరియు.2. 10 కోట్ల నిధులతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు.3. 5.కోట్ల నిధులతో మున్సిపాలిటీలో వివిధ ప్రదేశాలలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టమూ అని మంత్రులు ఎమ్మెల్యే.తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఏ పనులు కావాలన్నా దేవరకద్ర ఎమ్మెల్యే కొట్లాడి తన నియోజకవర్గం అభివృద్ధి కోసం పనులు తీసుకువస్తాడని. అటు కురుమూర్తి దేవస్థానం. అభివృద్ధి చిన్న రాజమూర్.దేవస్థానం. దేవరకద్ర అండర్పాస్ ఇలా ఎన్నో. పనులు కావాలనీ మా నియోజకవర్గానికి ఇది కావాలని మమ్మలని అడుగుతాడని .ముందుండి అభివృద్ధి పథంలో నడిపిస్తాడని వారు అన్నారు. అంతకుముందు మొదటగా దేవరకద్ర పట్టణానికి విచ్చేసిన మంత్రిలు. ఎమ్మెల్యే. గారికి ఘన స్వాగతం పలికిన దేవరకద్ర మున్సిపాలిటీ మరియు దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు.. ఈ కార్యక్రమంలో దేవరకద్ర కౌకుంట్ల. మండలాల కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో అక్రమ ఇసుక డంపులు

**- గుట్టు చప్పుడు కాకుండా తరలింపు**

**- నిద్రపోతున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు**





**ఉప్పునుంతల సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలో అక్రమ ఇసుక దందా నిర్బంధం లేకుండా కొనసాగుతోంది. మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామ పరిధిలో ఉన్న ఓ రైస్ మిల్‌ను కేంద్రంగా చేసుకొని ఇసుక మాఫియా గుట్టు చప్పుడు కాకుండా భారీ ఎత్తున అక్రమ ఇసుక నిల్వలు (డంపులు) ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ రైస్ మిల్ పంట పొలాల మధ్య, ఊరికి దూరంగా ఉండటంతో ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశంతో ఎన్నికల ముందే ఇసుక మాఫియా పక్కా ప్లాన్ అమలు చేసినట్లు సమాచారం. దాసల్రపల్లి దుందుభి నది నుంచి ఎన్నికల ముందు అక్రమంగా తరలించిన ఇసుకను టిప్పర్ల ద్వారా ఇక్కడ డంపులుగా వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ డంపుల నుంచి మళ్లీ టిప్పర్ల ద్వారా అచ్చంపేట, తెలకపల్లి, నాగర్ కర్నూల్ తదితర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు.ఇంత బహిరంగంగా అక్రమ ఇసుక రవాణా సాగుతున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల నిఘా వ్యవస్థ పూర్తిగా నిద్రలో ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “తెలిసి గమ్మున ఉన్నారా..? లేక తెలియనట్టు నటిస్తున్నారా..?” అన్న అనుమానాలు ప్రజల మనసుల్లో మెదలాడుతున్నాయి. మండలంలో అనుమతులు లేని అక్రమాలు రాజ్యమేలుతుంటే వాటిని అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం అసలు ఉందా..? లేదా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు యువత మత్తు పదార్థాల వైపు వెళ్లొద్దంటూ ప్రభుత్వం ప్రచారం చేస్తుంటే, మరోవైపు అక్రమ ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోకుండా అధికార యంత్రాంగమే మత్తులో ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని అక్రమ ఇసుక డంపులు, తరలింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉప్పునుంతల మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



**గండీడ్ మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కొమిరెడ్డిపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడిన్సులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆపదలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం భరోసనిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పగిడ్యాల సర్పంచ్ కర్రె కిష్టప్ప, మాజీ సర్పంచులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,రాజు నాయక్, లక్ష్మారెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మలేకాడి వెంకటయ్య, శాఖ వెంకటయ్య,రవీందర్,రాజు, వెంకటేష్,అంజిలయ్య పాల్గొన్నారు


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757